ప్రజాశక్తి

బుధవారం 24 మే 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

సివిల్స్‌లో ప్రతిభ

నగర విద్యార్థి విష్ణువర్ధన్ రెడ్డికి ఆలిండియా 292వ ర్యాంకు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : యుపిఎస్‌సి ఫలితాల్లో విజయవాడ రామలింగేశ్వరనగర్‌కు చెందిన పాల్వాయి విష్ణు వర్ధన్ రెడ్డి 292వ ర్యాంకు సాధించారు. ఆయన తన నాలుగో ప్రయత్నంలో సివిల్స్‌లో మెరుగైన ర్యాంకు సాధించారు. ఆయన స్వగ్రామం పల్నాడు జిల్లా రెంటచింతల. ప్రాథమిక విద్యాభ్యాసం అక్కడే పూర్తి చేశారు. అనంతరం హైస్కూల్ విద్యను విజయవాడలోని నిర్మలా హైస్కూల్, ఇంటర్మీడియట్‌ను నగరంలోని శ్రీ చైతన్య కళాశాలలో పూర్తిచేశారు. ఇంజినీరింగ్ విద్యను బిట్స్ ఫిలానీ గోవాలో పూర్తిచేశారు. ఎస్ఎస్‌సిలో ఆడిటర్‌గా ఉద్యోగావకాశం వచ్చినా సివిల్స్ సాధించడమే లక్ష్యంగా పట్టుదలతో చదివారు. మూడో ప్రయత్నంలో ఐఎఫ్ఎస్‌లో ఆలిండియా 3వ ర్యాంకు సాధించారు. ప్రస్తుతం నాలుగో ప్రయత్నంలో సివిల్స్ ఆలిండియా 292వ ర్యాంకు సాధించారు. ప్రస్తుతం డెహ్రాడూన్‌లో ఐఎఫ్ఎస్‌లో శిక్షణ పొందుతున్నారు. తండ్రి పాల్వాయి వెంకట నరసింహారెడ్డి నగరంలోని శస్త్ర జూనియర్ కళాశాల డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తల్లి పద్మావతి గుంటూరు జిల్లా మందడం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పిజిటి ఆంగ్ల ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి కల నెరవేరడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈసందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి ప్రజాశక్తితో మాట్లాడుతూ సివిల్స్ సాధించడం చిన్ననాటి నుండి తన కల అని అన్నారు. సివిల్స్‌లో ఆలిండియా స్థాయిలో ర్యాంకు సాధించడం ఆనందంగా ఉందన్నారు. అలాగే ఫిల్మ్ డైరెక్టర్ అంటే కూడా తనకు ఇష్టమని, ఇండియన్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్ టెస్టులో కూడా ఆలిండియా స్థాయిలో మూడో ర్యాంకు సాధించానని తెలిపారు.

తల్లిదండ్రులతో విష్ణువర్ధన్‌రెడ్డి

రుణ ప్రణాళికలో కౌలు రైతులకు చోటేది?

- సిసిఆర్‌సిల మంజూరు లక్ష్యం 52,570 మాత్రమే
- గతేడాది 50 వేల మందికిపైగా మంజూరు
- రుణాలు ఇచ్చింది 10 వేల మందికే

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

పంటల సాగులో పెట్టుబడి వ్యయం ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోవడంతో అప్పులు దొరకనిదే వ్యవసాయం చేయలేని పరిస్థితి నెలకొంది. తక్కువ వడ్డీలకు దొరికే బ్యాంకు రుణాలు రైతులు కౌలు రైతులకు ఒకింత ఆసరాగా ఉంటున్నాయి. వాస్తవ సాగుదారులైన కౌలు రైతులకు రుణ ప్రణాళికలో గతంలో ఇచ్చిన ప్రాధాన్యతను తొలగించాయి. కృష్ణాజిల్లాలో 80 శాతం విస్తీర్ణంలో వివిధ పంటలు సాగుచేస్తున్న కౌలు రైతులకు ప్రయివేటు అప్పులే దిక్కువుతున్నాయి.

కృష్ణాజిల్లాలో రెండు లక్షల మందికిపైగా కౌలు రైతులు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తున్నారు. 2023-24 సీజన్లో 52,570 మందికి పంట హక్కు ధృవీకరణ పత్రాలు (క్రాప్ కల్టివేషన్ రైట్ కార్డు, సిసిఆర్‌సి) మంజూరు చేయాలని జిల్లా యంత్రాంగం లక్ష్యంగా నిర్ణయించింది. మొత్తం కౌలుదారుల్లో నాలుగో వంతు మందికి మాత్రమే సిసిఆర్‌సిలు అందనున్నాయి. 4,14,670 ఎకరాల విస్తీర్ణంలో వివిధ పంటలు సాగవుతున్నాయి. జిల్లాలో అత్యధిక విస్తీర్ణంలో సాగవుతున్న వరిపంటకు ఈ ఖరీఫ్ రబీ సీజన్లలో ఎకరానికి రూ. 41 వేలు రుణంగా ఇవ్వాలని (స్కేల్ ఆఫ్ ఫైనాన్స్) నిర్ణయించారు. మొత్తం రూ.3,605 కోట్లు పంట రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. జిల్లాలో 80శాతం విస్తీర్ణంలో భూములు సాగుచేస్తున్న కౌలు రైతులకు రుణాల కేటాయింపుపై ఎటువంటి లక్ష్యాన్ని తీసుకోలేదు. ఈ నేపథ్యంలో సిసిఆర్‌సిలున్నా ఎంతమంది కౌలు రైతులకు బ్యాంకు రుణాలు అందుతాయో తెలియని పరిస్థితి నెలకొంది.

అప్పుడు10 శాతం... ఇప్పుడు అంతంతమాత్రం

2019-20 ఆర్థిక సంవత్సరం వరకు పంట రుణ

ప్రణాళికలో 10 శాతం రుణాలను కౌలు రైతులకు ఇవ్వాలని జిల్లా యంత్రాంగం లక్ష్యంగా పెట్టుకుని ఆ మేరకు రుణాలు అందించే ప్రయత్నం చేసేవారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో సగటున రూ.600 కోట్లు రుణాలు కౌలు రైతులకు మంజూరయ్యాయి. ప్రభుత్వ వైఖరిలో వచ్చిన మార్పుతో కౌలు రైతులకు పంట రుణాలు మంజూరు గగనంగా మారింది. 2022-23 ఖరీఫ్ పంట రుణాల గణాంకాలను పరిశీలిస్తే ఈ విషయం తేటతెల్లం అవుతుంది. రూ.3,378 కోట్ల మేర బ్యాంకులు పంట రుణ ప్రణాళికగా ప్రకటించి రూ. 3,411 కోట్లు అంటే 101 శాతం రుణాలు మంజూరు చేసినట్లు ప్రకటించాయి. దీనిలో కౌలు రైతుల వాటా నామమాత్రమే. గతేడాది 50,068 మంది కౌలు రైతులకు సిసిఆర్‌సిలు ఇవ్వగా, వీరిలో 10,943 మంది రైతులకు కేవలం రూ.40.37 కోట్లు మాత్రమే బ్యాంకు రుణాలుగా మంజూరయ్యాయి. ఒక్కో రైతుకు సగటున రూ.3,690 మాత్రమే బ్యాంకు రుణం అందింది.

కౌలు రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలి

ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.రంగారావు

జిల్లాలో 2 లక్షల మందికి పైగా కౌలు రైతులున్నారు. 80 శాతం భూములను కౌలు రైతులే సాగు చేస్తున్నారు. రుణ ప్రణాళికలోనూ ఈ మేరకు కౌలు రైతులకు కేటాయింపులు ఉండాలి. వాస్తవ కౌలు దారులందరికీ సిసిఆర్‌సిలు మంజూరు చేయాలి.

వాంబేకాలనీ వద్ద నిరసన తెలుపుతున్న సిపిఎం నేతలు బాబూరావు తదితరులు

అండర్ బ్రిడ్జి నిర్మించాలి, రైల్వే పోలీసుల వేధింపులు ఆపాలి : సిపిఎం

వార్త 4లో

తుది దశకు తూర్పు బైపాస్ డిపిఆర్

రూ.4,607.80 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు

49.3 కిమీ మేర నాలుగు లేన్ల రహదారి

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

విజయవాడకు జాతీయ రహదారుల భారీ వాహనాల రద్దీ రానున్న రోజుల్లో తగ్గనుంది. నగరానికి తాక కుండా బయట గుండా వెళ్లేందుకు రెండు బైపాస్‌లు అందుబాటులోకి తేవాలని గతంలో నిర్ణయించారు. అందులో ఒకటి విజయవాడ పశ్చిమ బైపాస్ రహదారి పనులు శర వేగంగా జరుగుతుండగా ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న విజయవాడ తూర్పు బైపాస్ రోడ్డు పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించిన డిపిఆర్ రూపొందించే ప్రక్రియ తుది అంకానికి చేరుకున్నట్లు సమాచారం. తొలుత 50కిమీ మేర రహదారిని నిర్మించాలని భావించినా తర్వాత దానిని తగ్గిస్తూ 49.3కిమీ పొడవున రోడ్డు వేయాలని నిర్ణయానికి వచ్చారు. నేషనల్ హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్ఎఐ) ఆధ్వర్యంలో డిటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టును రూపొందించారు. కేంద్రం కూడా దీనికి సమ్మతి తెలిపినట్లు సమాచారం. దాదాపు రూ. 4,607.80 కోట్ల అంచనా వ్యయంతో రూపకల్పన చేపట్టారు. కృష్ణా జిల్లా పొట్టిపాడు నుంచి గుంటూరు జిల్లా కాజా వరకు మొత్తం 49.3కిమీ మేర నిర్మించేలా ప్రతిపాదనలు రూపొందించినట్లు సమాచారం. కృష్ణా జిల్లా ఉంగుటూరు, గన్నవరం, కంకిపాడు, తోట్లవల్లూరు. పెనుమలూరు, ఉయ్యూరు మండలాల్లోని ఆత్కూరు, పెదఅవుటపల్లి, అల్లాపురం, బుతిమిల్లిపాడు, తెన్నేరు, తరిగొప్పుల, మారేడుమాక, కోమటిగుంట, మానికొండ, కోలవెన్ను, దావులూరు, నేపల్లె, చలివేంద్రపాలెం, బొడ్డుపాడు, రొయ్యూరు మీదుగా ప్రయాణిస్తుంది. అక్కడ నుంచి కృష్ణా నదిపై వంతెన దాటాక గుంటూరు జిల్లాలోని కొల్లిపర్ల, దుగ్గిరాల, మంగళగిరి, తాడేపల్లి మండలాల్లోని వల్లభాపురం, పెరకలపూడి, చుక్కపల్లివారిపాలెం, మోగంపూడి, చిలువూరు, తుమ్మపూడి, చినకాకాని, కాజా గ్రామాల మీదుగా వెళ్లి ఎన్‌హెచ్ 16లో కలుస్తుంది. నిర్మాణానికి సంబంధించి ఎన్‌హెచ్ఎఐ ఆధ్వర్యంలో ఎలైన్‌మెంట్ ప్రక్రియ కూడా ఆఖరు దశకు చేరుకున్నట్లు సమాచారం. ఎలైన్‌మెంటు ప్రకారం కృష్ణా జిల్లా పరిధిలో 29.5కిమీ, గుంటూరు జిల్లా పరిధిలో 19.770కిమీ మేర రోడ్డు నిర్మాణం ఉంటుంది. ఈ బైపాస్ నిర్మాణంలో భాగంగా కృష్ణా నదిపై 3.750కిమీ వంతెన నిర్మాణం చేపట్టనున్నారు. నాలుగు లేన్లతో కూడిన రహదారిని నిర్మించనున్నారు. రానున్న రోజుల్లో దీనిని ఆరు లేన్ల విస్తరణ చేపట్టేందుకు వీలుగా ముందస్తు ప్లాన్‌తో 60మీటర్ల వెడల్పు ఎలైన్‌మెంట్ చేయనున్నారు. అయితే ఈ బైపాస్‌కు సుమారు 296 ఎకరాల వరకు అవసరం ఉంటుందని అంచనా. దీనికి దాదాపు 2వేల కోట్లకుపైగా ఖర్చు అవుతుందని అంచనా. ఈ ప్రాంతంలోని విద్యుత్ స్తంభాలు, కాల్వలు తదితరాలను పక్కకు మార్చేందుకు రూ.39.42 కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేస్తున్నారు. జిఎస్టీ కింద మరో రూ. 1,176.82 కోట్లు కలిపి మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ. 4,607.80 కోట్ల వరకు అంచనా వేస్తున్నట్లు సమాచారం.

ప్రజాశక్తి విలేకరి దాసరి కామేశ్వరరావు మృతి

ప్రజాశక్తి - గన్నవరం : సీనియర్ పాత్రికేయులు, ప్రజాశక్తి విజయవాడ రూరల్ మండల విలేకరి దాసరి కామేశ్వరరావు (58) మంగళవారం అనారోగ్యం కారణంగా తుదిశ్వాస విడిచారు. ఎన్‌టిఆర్ జిల్లా గన్నవరం నియోజకవర్గం విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామానికి చెందిన ఆయన ప్రజాశక్తి, ఆంధ్రజ్యోతి, ఈనాడు దిన పత్రికల్లో సుదీర్ఘకాలం పనిచేశారు. అనారోగ్యం కారణంగా ఆయనను సోమవారం అవుటపల్లిలోని పిన్నమనేని సిద్ధార్థ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు కాగా, పెద్ద కుమార్తె గతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. కామేశ్వరరావు 1988లో పత్రికా రంగంలోకి ప్రవేశించారు. సీనియర్ జర్నలిస్టుగా ఆయన అటు ప్రజల్లో, ఇటు అధికారుల్లోనూ మంచి గుర్తింపు పొందారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) రాష్ట్ర నాయకులుగా ఉన్నారు. నియోజకవర్గ కమిటీల ఏర్పాటులో చొరవ చూపారు. ఆహార సలహా సంఘ సభ్యునిగా కూడా పనిచేశారు. ఆయన అంత్యక్రియలు బుధవారం ఉదయం 10 గంటలకు నున్నలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

ప్రజాశక్తి ఎడిటర్, సిజిఎం సంతాపం

కామేశ్వరరావు మృతికి ప్రజాశక్తి సంపాదకులు బి.తులసీదాస్, చీఫ్ జనరల్ మేనేజర్ (సిజిఎం) వై.అచ్యుతరావు, జనరల్ మేనేజర్ జి.శివరామకృష్ణ తీవ్ర సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ప్రజాశక్తి బోర్డు సభ్యులు షేక్ ఖాజావలి, ఉమ్మడి కృష్ణాజిల్లా కన్వీనర్ ఎం.బి.నాథన్, సమన్వయ కమిటీ సభ్యులు డి.యోహాన్, చుక్కా శ్రీకాంత్, సిబ్బంది ఎస్.రమణరావు, విలేకరి వి.హెచ్.రాజు తదితరులు ఆయన భౌతికకాయంపై పూలమాలవేసి నివాళు లర్పించారు. ఆయన మృతికి పత్రికా రంగానికి తీరనిలోటని వారు పేర్కొన్నారు.

సిపిఎం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లా కార్యదర్శులు డి.వి.కృష్ణ, వై.నరసింహారావు సంతాపం

మూడున్నర దశాబ్దాలపాటు సుదీర్ఘకాలం జర్నలిస్టుగా పనిచేసిన దాసరి కామేశ్వరరావు మతికి సిపిఎం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కార్యదర్శులు డి.వి.కృష్ణ, వై. నరసింహారావు, జిల్లా నాయకులు కళ్లం వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి మాతంగి ఆంజనేయులు సంతాపం

(మిగతా 6లో)

విద్యుత్ ఛార్జీల పెంపుపై నిరసన

ప్రజాశక్తి-గంపలగూడెం: రాష్ట్రవ్యాప్తంగా వైసిపి ప్రభుత్వం ఏడు దాపాలుగా విద్యుత్ ఛార్జీలు పెంచిందని మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు. స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద టిడిపి ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. విద్యుత్ కోతలను తగ్గించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రేగళ్ల వీరారెడ్డి, సీనియర్ నాయకులు చెరుకూరి రాజేశ్వరరావు, మండల యువ నాయకులు మానికొండ రామకృష్ణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** విద్యుత్ ఛార్జీల పెంపుదలను నిరసిస్తూ జగ్గయ్యపేట పట్టణంలో ఆర్టీసీ డిపో వద్ద గల సబ్ స్టేషన్ వద్ద టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, కట్టా వెంకట నరసింహారావు, గింజుపల్లి రమేష్, కానూరి కిషోర్ బాబు, వార్డు కౌన్సిలర్లు నకిరకంటి వెంకట్, పేరం సైదేశ్వర రావు, గొట్టె నాగరాజు నాయకులు షేక్ అన్వర్, షేక్ మదార్, మారేపల్లి శౌరి, బొందిలి బాలాజీ సింగ్, శ్రీనాథ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వీరులపాడు:** మండలంలోని అల్లూరు గ్రామంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద టిడిపి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. విద్యుత్ కోతలను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కే శ్రీనివాసరావు, గువ్వల సత్యనారాయణ, కోడెల కుటుంబరావు, శిధిలాల భరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మైలవరం:** అప్రకటిత విద్యుత్ కోతలు, పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరుతూ మంగళవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద టిడిపి నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో లంక లితీష్, మల్లెల రాధా, సుభాని, దూరు బాలకృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంచికచర్ల:** పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించడంతో పాటు, అప్రకటిత విద్యుత్ కోతలను ఎత్తివేయాలని కోరుతూ టిడిపి ఆధ్వర్యంలో స్థానిక సబ్ స్టేషన్ ఎదుట ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో కోగంటి బాబు, మాజీ ఎంపిపి అల్లడి కోటేశ్వరరావు, మాగంటి బాబు, పుల్లారావు, వేమా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తిరువూరు:** లక్ష్మీపురం విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహణ కార్యదర్శి నల్లగట్ల స్వామిదాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు బొమ్మసాని మహేష్, నాయకులు వాసం మునియ్య, సంకు రాత్రి జనార్ధన్ రావు, అబ్దుల్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** చందాపురం గ్రామ సబ్ స్టేషన్ ముందు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కనపర్తి శ్రీనివాస్, వీరంకి వీరస్వామి, తోట నాగమల్లేశ్వరరావు, ఏచూరి రాము, కాసర్ల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** కొండపల్లి మున్సిపాలిటీలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు విసన కర్రలు, లాంతర్లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అప్రకటిత విద్యుత్ కోతలు ఆపాలని, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

మైలవరంలో...

తిరువూరులో...

కొండపల్లిలో...

కారిడార్ పనుల్లో నాణ్యత పాటించాలి

ప్రజాశక్తి-విజయవాడ: ఎయిర్‌పోర్టు కారిడార్ పనుల్లో నాణ్యత పాటించాలని సంబంధిత అధికారులను నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు.

నగర కమిషనర్ అధికారులతో కలిసి మంగళవారం జాతీయ రహదారి వెంట జరుగుతున్న గన్నవరం ఎయిర్ పోర్ట్ కారిడార్ పనుల తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇంజినీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. పనులను పూర్తి చేస్తేనే బిల్లు చెల్లింపులు ఉంటాయన్నారు. రామవరప్పాడు రింగు, ప్రసాదంపాడు గ్రామాల మధ్యలో జరుగుతున్న కారిడార్ పనులకు వినియోగిస్తున్న టైల్స్ రాళ్ళను పరిశీలించి వాటి మధ్య ఖాళీలు లేకుండా వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకరరావు, ఎస్ఇ నరసింహమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.ఎస్.ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సివిల్స్‌లో సంపత్‌కు 805వ ర్యాంకు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణ వాసి మన్నం సుధీప్ సంపత్ కు 2022 యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్

సర్వీసెస్ నందు 805వ ర్యాంకు లభించింది. సంపత్ తండ్రి నందిగామ మున్సిపాలిటీ కో-ఆప్షన్ సభ్యులు, రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ కార్యదర్శి ల సంఘం నాయకులు మన్నం ఏరుదాసు. సంపత్ బిటెక్ పూర్తి చేసి న్యూఢిల్లీలో ఫారమ్ ఐఎఎస్ నందు నాలుగు సంవత్సరములు శిక్షణ పొంది మొదటి ఇంటర్వ్యూలోనే ఎంపిక అయినారు. ఐఎఎస్ సాధించటమే తన లక్ష్యం అని సంపత్ పేర్కొన్నారు. సివిల్ సర్వీసెస్ నందు ర్యాంకు సాధించిన సంపత్ ను నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్‌మోహన్‌రావు, ఎంఎల్సి మ్మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎంఎల్ఎ లు తంగిరాల సౌమ్య, శ్రీ రామ రాజగోపాల్ అభినందించారు.

ఎంసెట్ పరీక్ష ప్రశాంతం

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న ఎంసెట్ ఎంట్రన్స్ పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా జరిగాయి. షిఫ్ట్ 1 లో 216 మందికి 13 మంది గైర్హాజరైనట్లు, షిఫ్ట్ 2లో 215 మందికి 15 మంది గైర్హాజరైనట్లు ఎల్‌బిఆర్‌సి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే అప్పారావు తెలిపారు.

వడగాలులతో అల్లాడుతున్న ప్రజలు

ప్రజాశక్తి-వత్సవాయి: ఎండ వేడిమికి తోడు వడగాలులతో ప్రజలు అల్లాడుతున్నారు. వారం రోజుల నుండి రోజురోజుకు పగటిపూట ఉష్ణోగ్రతలు సాధారణ స్థితి కంటే నాలుగైదు డిగ్రీలు ఎక్కువగా నమోదవుతున్నాయి. ఉదయం 8 గంటలకే ఎర్రటి ఎండతో పాటు తీవ్ర ఉక్క పోత వస్తుంది. మధ్యాహ్న సమయంలో వడగాలి వీస్తుంది. వత్సవాయి మండలంలో జనం బయటకు రాకపోవడంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. జాతీయ రహదారిపై ప్రయాణించే వాహన డ్రైవర్లు ఎండను తట్టుకోలేక జాతీయ రహదారి ఇరుపక్కలా వాహనాలు నిలిపివేసి అలసట తీర్చుకుంటున్నారు. ఉదయం స్కూలుకెళ్లే ఉపాధ్యాయులు మధ్యాహ్నం ఇళ్లకు వచ్చే సమయంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతి ఒక్కరూ గొడుగులతోపాటు ముఖానికి మాస్కులు ధరించి ప్రయాణిస్తున్నారు. వాహనదారులు హెల్మెట్లు పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. ఎండ తీవ్రతకు తట్టుకోలేక ఉపాధి హామీ కూలీలు 11 గంటలకే ఇంటికి చేరుతున్నారు. ఎండ తీవ్రత పెరగటం వలన గహల్లో ఫ్యామిలీ తిరుగుతున్న వేడిగాలులు వస్తున్నాయి. చిన్న పిల్లల సైతం, వద్దులు సైతం ఎండ తీవ్రత తట్టుకోలేక జ్వరన పడుతున్నారు. ఈ నెల ఆఖరి వరకు ఎండ తీవ్రత ఇలాగే ఉంటుందని ఇక్కడ ఆందోళన చెందుతున్నారు ఇప్పుడే ఇలాగే ఉంటే రోహిణి కార్తె లో ఇంకా ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ఏరోజుకారోజు ఎండ తీవ్రత ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు మెసేజ్ లు, ప్రకటనల ద్వారా తెలుపుతున్నారు. సాగు నీటి చెరువులు రోజురోజుకి ఎండిపోతున్నాయి. గర్భ జలాలు తగ్గిపోతున్నాయి. రోజుల్లో నీటి కష్టాలు మరింత పెరిగే అవకాశం ఉందని ప్రజల ఆందోళన చెందుతున్నారు. ఎండ తీవ్రతకు ప్రజలు బయటికి రాకుండా ఉండాలని అధికారులు తెలుపుతున్నారు. వ్యవసాయ పనులు ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు ఉదయం పూట ముగించుకొని ఇళ్లకు చేరాలని తెలుపుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నారు.

ప్రమోటర్స్ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-మైలవరం: జగనన్న పాలవెల్లువ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయవాడ సబ్ కలెక్టర్ అతిథి సింగుకు ప్రమోటర్స్ పలు సమస్యలను ఏకరువు పెట్టారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మీ కుమారి అధ్యక్షతన మంగళవారం జగనన్న పాలవెల్లువపై ప్రమోటర్లు మిల్క్ సెక్రెటరీ లు సచివాల సిబ్బంది తో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ పాలు ఎక్కువగా రాకపోవడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలువురు ప్రమోటర్లు కొన్ని ప్రైవేటు కేంద్రాలలో రైతులకు బోనస్ ఇస్తున్నారని, పాడి గేదెతో పాటు, ఆ రైతులకు ఇన్సూరెన్స్ సౌకర్యం, లోన్ సౌకర్యం కూడా కల్పిస్తున్నారన్నారు. తమకు జీతాలు లేవని, అద్దెలు, కరెంట్ బిల్లులు చెల్లించలేకపోతున్నామని వాపోయారు. రైతులకు కేంద్రం వద్దే డబ్బులు ఇచ్చేవారని, కానీ ఇక్కడ రైతు అకౌంట్లో జమ చేయడంతో దూరాభారం ఖర్చులు అవుతున్నాయని, పలు

కారణాల వల్ల రైతులు పాలు పోయటం లేదని వివరించారు. అనంతరం సబ్ కలెక్టర్ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, జడ్పిటిసి తిరుపతిరావు, ఎంపీపీ లక్ష్మీ ప్రసన్న రాణి, మైలవరం,చంద్రాల పశు వైద్యశాల ఏడీలు, సెక్రటరీలు, రైతులు, అసిస్టెంట్ సెక్రటరీలు, టెక్నికల్ టీమ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వైసిపికి మన్నెం రాజీనామా

ప్రజాశక్తి-కంచికచర్ల

వైసిపి రైతు విభాగం జిల్లా కార్యదర్శి మన్నెం శ్రీనివాసరావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన పార్టీ పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైసిపి అధికారంలోకి వచ్చాక నాయకులు, కార్యకర్తలకు సరైన గుర్తింపు, గౌరవం లేదన్నారు. దీంతో మనస్థాపం చెంది పార్టీ పదవికి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నందిగామ నియోజకవర్గ అభివృద్ధే ముఖ్యం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ నియోజకవర్గ అభివృద్ధి తనకు ముఖ్యమని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు కేశినేని నాని మంచిని మంచి అని చెబితే కొంతమందికి కడుపు మంటగా ఉందన్నారు. నందిగామ నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా నన్ను ఎన్నుకున్నారని, ఎంపీగా కేశినేని నానిని ఎన్నుకున్నారని, అభివృద్ధి చేయడంలో ఇద్దరి బాధ్యత ఉందన్నారు. కేశినేని నాని ఎంపీగా నియోజకవర్గంలో టాటా ట్రస్ట్ సేవలు అందించారని తెలిపారు. కంచికచర్ల, నందిగామ బైపాస్ రోడ్ల నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు.

మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి-తిరువూరు

ప్రతి విద్యార్థి వివిధ సబ్జెక్టులలో ఉన్న ప్రాథమిక అంశాలపై దృష్టిపెట్టి చదివి నప్పుడే ఆయా సబ్జెక్టులపై పట్టు వస్తుందని గానుగపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు ఎం.జి.అదిలక్ష్మీ పేర్కొన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో వేసవి సెలవు లను సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా సమగ్ర శిక్ష పంపిణీ చేసిన మెటీరియల్‌ను పాఠశాలలో 3,4,5 తరగతుల విద్యార్థులకు మంగళవారం ఆమె అందజేశారు. అనంతరం వాటిని పూర్తిచేసే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.రాంప్రదీప్, డి.సుదర్శన్, ఎ.వెంకటేశ్వర్లరావు, డి.రామాచారి తదితరులు పాల్గొన్నారు.

శిల్పశాలలో చోరీ

ప్రజాశక్తి-భవానీపురం: విద్యాధరపురంలో ఉంటున్న మైలాపూరు రాజశేఖరాచారి గత 15 సంవత్సరాలుగా జోజినగర్‌లో శ్రీ వెంకటేశ్వర శిల్పశాల పేరుతో కార్ఖానా నిర్వహిస్తున్నారు. దేవస్థానాలకు సంబంధించిన ఉత్సవ విగ్రహాలు, మకర తోరణములు, అలంకార వస్తువులు ఆర్డర్‌పై ఇత్తడి, రాగి లోహములతో తయారు చేస్తుంటారు. ఈ నెల 22వ తేదీ రాత్రి 10 గంటలకు షాపు మూసివేసి వెళ్లిపోయారు. మరునాడు 23వ తేదీ ఉదయం 9 గంటలకు కార్ఖానాకు వచ్చి తలుపులు తెరిచి చూడగా కార్ఖానాలో బయట పెట్టిన విగ్రహాల కింద బిగించే పీఠాలు ఇత్తడి, రాగి కలిపి తయారు చేసినవి మూడు శాల్తీలు కనిపించలేదు. అవి సుమారు 30 కేజీలు ఉండి వాటి విలువ సుమారు రూ.30 వేల వరకూ ఉంటుందని కార్ఖానా నిర్వాహకులు భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

ఆర్ఆర్ఆర్ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలోని గాంధీ సెంటర్లో పురపాలక సంఘం ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన మేరీ లైఫ్.. మేరా స్వచ్ఛ షహర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే శాసనసభ్యులు మొండితోక జగన్‌మోహన్‌రావు పాల్గొన్నారు. ముందుగా గాంధీ సెంటర్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన త్రిబుల్ ఆర్ కేంద్రాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ పర్యావరణం కలుషితం కాకుండా జీవావరణాన్ని కాపాడు కోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పనికిరాని ప్రతి వస్తువును రెడ్యూస్, రీసైకిల్, రీ యూస్ చేసుకోవచ్చని తెలిపారు. ప్రజలందరూ తమ ఇంటిలో ఉన్న పనికిరాని వస్తువులను త్రిబుల్ ఆర్ కేంద్రాల్లో అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్, వైస్ చైర్మన్ మాడుగుల నాగరత్నమ్మ పాల్గొన్నారు.

గాలివానకు విరిగిన విద్యుత్ స్తంభాలు

ప్రజాశక్తి-కంచికచర్ల: మండలంలో సోమవారం అర్ధరాత్రి ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. సుమారు

జాతీయ రహదారి పక్కన విరిగి పడిన కరెంట్ స్తంభాలు

గంటపాటు భారీగా ఈదురు గాలులు బలంగా వీశాయి. ఈదురు గాలులకు మండల పరిధిలో పలు చోట్ల విద్యుత్ స్తంభాలు విరిగి పడిపోయాయి. కరెంట్ తీగలు తెగిపోయాయి. కంచికచర్ల - కీసర గ్రామాల మధ్య జాతీయ రహదారి పక్కన గల విద్యుత్ హైటెన్షన్ స్తంభాలు విరిగి పడ్డాయి. ఆ సమయంలో వాహనాలు రాకపోవటంతో పెద్ద ప్రమాదం తపతపినట్లయిందని పలువురు అంటున్నారు. ఈదురు గాలులు, భారీ వర్షానికి స్తంభాలు పడిపోవడంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. దీంతో అర్ధరాత్రి సమయంలో మండలం లోని పలు గ్రామాల్లో కరెంట్ సరఫరా నిలిచి అంధకారంలో ఉన్నాయి. అర్ధరాత్రి సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు జాగారం చేశారు.

పోర్టు పేరుతో మరో 'జగన్నాటకం' : కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

బందరు పోర్ట్ పనులు ప్రారంభం పేరుతో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మరో జగన్నాటకానికి తెరలేపారని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర విమర్శించారు. మంగళవారం

మాట్లాడుతున్న కొల్లు రవీంద్ర

స్థానిక నియోజక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేర్ని నాని వీడ్కోలు సభ, కొడుకు ప్రమోషన్ పోర్ట్ పేరుతో కానిచ్చాడన్నారు. పోర్ట్ గురించి మాట్లాడే అర్హత కూడా జగన్‌కు, పేర్ని నానికి లేదన్నారు. రాజశేఖర్‌రెడ్డి బందరు పోర్టును గోగులేరుకు తరలిస్తే దానికి ఎలాంటి అభ్యంతరం లేదని సంతకం పెట్టిన పేర్ని నానికి ఇప్పుడు ఆ పేరెత్తడానికి ఏమి అర్హత ఉందని ప్రశ్నించారు. ముగ్గురు ముఖ్యమంత్రులతో ఎన్నికలప్పుడే పేర్ని నానికి పోర్ట్ గుర్తుకు వస్తుందని ఎద్దేవా చేశారు. కిరణ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేస్తే అదే కాంట్రాక్టర్‌తో తాము పనులు చేయించామన్నారు. పేర్ని నాని ఆ కాంట్రాక్టర్ ను కాదని పనులు ఆపేశాదన్నారు. పోర్ట్‌పై ఎవరికి చిత్త శుద్ధి ఉందో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. తాము పోర్ట్ నిర్మాణం చేస్తుంటే ఇదే జగన్ మోహన్‌రెడ్డి రెండుసార్లు బందరు వచ్చి రైతులను రెచ్చగొట్టి పనులను అడ్డుకునేందుకు ప్రయత్నించారన్నారు. జగన్ శంకుస్థాపన చేసిన పోర్ట్‌తో బందరుకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. 24 బెర్తులకు రూ.5 వేల కోట్లతో నిర్మాణానికి తెలుగుదేశం ప్రభుత్వం మొదలు పెడితే, ఇప్పుడు 4 బెర్తులకే రూ.5,500 కోట్లు ఖర్చు అంటున్నారన్నారు. ఇది పోర్టుకు తక్కువ హార్బర్‌కు ఎక్కువని ఎద్దేవాచేశారు. రాష్ట్రప్రభుత్వం ఉద్యోగుల జీతాలకే డబ్బులు లేవని చేతులు ఎత్తేసిందన్నారు. ఇంకా అప్పు చేసి పోర్ట్ నిర్మాణం చేస్తారా? అని ప్రశ్నించారు. పోర్ట్ పేరుతో బ్యాంక్ మంజూరు చేసే రుణాలు కొట్టేయడానికి ప్లాన్ చేశారన్నారు. రూపాయి ఖర్చు లేకుండా పోర్ట్ నిర్మాణం, ఇండస్ట్రీస్, పోర్ట్ సిటీ, పోర్ట్ ఆపరేటింగ్ అన్ని ఫ్రీగా చేసే ఏర్పాటు చంద్రబాబు చేస్తే దాన్ని కాదని అప్పుచేసి పోర్ట్ కడతాం అంటే ఎవరు నమ్మే వారు లేరన్నారు. పాదయాత్ర అప్పుడు ఎన్నికలకు ఆరు నెల ముందు ఏ కార్యక్రమం చేపట్టిన అది ఎన్నికల ఓట్లు కోసమే అని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి ఈ రోజు ఎలా బందరు పోర్ట్ శంకుస్థాపన చేశాడన్నారు. ఈ మోసాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. భావనపాడు, రామయ పట్నం, మచిలీపట్టణం పోర్ట్ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి లోన్ తీసుకుని ప్రభుత్వాన్ని నడుపుకోవడం తప్ప దీనివల్ల ఒక్క పోర్ట్ కూడా నిర్మించలేరన్నారు. చంద్రబాబు హయాంలోనే హార్బర్‌కు రూ.250 కోట్లతో టెండర్లు పిలిచారన్నారు. అదే హార్బర్ నిర్మాణానికి వైసీపీ ప్రభుత్వం రూ.550 కోట్లు అని నిర్మాణ వ్యయం పెంచేశారన్నారు. దీంట్లో 200 కోట్లు కమీషన్ కొట్టేశారని ఆరోపించారు. కాంట్రాక్టు కూడా వైసీపీ ఎమ్మెల్యే తమ్ముడికి ఇచ్చారన్నారు. అలాగే మెడికల్ కాలేజీ విషయంలో ముఖ్యమంత్రి అబద్దాలు చెప్పాడన్నారు. మెడికల్ కాలేజీ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగానే తీరప్రాంత ప్రజలు కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు దీనికోసం మెడికల్ కాలేజ్ ఇక్కడ ఏర్పాటు చేయాలనీ నాడు కేంద్రానికి లేఖ రాసి అనుమతులు పొందామన్నారు. ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిర్మాణం చేపడితే రాష్ట్ర ప్రభుత్వం అందులో కొంత చెల్లించాలి కానీ మొత్తం వీళ్ళే చేసినట్లు అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. చిత్తశుద్ధి ఉంటే తాము నిర్మించిన టిడ్కో ఇళ్లకు పేద ప్రజలకు పంపిణీ చిత్త శుద్ధి నిరూపించు కావాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి అధ్యక్ష కార్యదర్శులు వెంకన్న, ఇలియాస్ పాషా, కుంచె నాని, తలారి సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఘనంగా సన్మానించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను, అత్యుత్తమ పనితీరు కనబరిచిన వాలంటీర్లను సన్మానించే కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ముఖ్యమంత్రి పర్యటన, జగనన్న ఆణిముత్యాలు, వాలంటీర్లకు వందనం, మిషన్ లైఫ్, గృహ నిర్మాణం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాన్ని కింది స్థాయి నుండి పై స్థాయి వరకు అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరూ కూడా ఎంతో అంకితభావంతో కృషిచేసి ఎలాంటి ఫిర్యాదులు లేకుండా విజయవంతం చేశారన్నారు. జగనన్న ఆణిముత్యాలులో భాగంగా పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో జిల్లాలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఈనెల 25న నియోజకవర్గ స్థాయిలో, 27న జిల్లా స్థాయిలో సన్మానించడానికి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. వాలంటీర్లకు వందనం కార్యక్రమం కింద అత్యుత్తమ పనితీరు కనపరచిన వాలంటీర్లను కూడా సత్కరించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మిషన్ లైఫ్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, తదితర క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న విదేశీ విద్యా దీవెనకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

2023-2024 విద్యాసంవత్సరానికిగాను జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం క్రింద విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించటానికి ఆసక్తిగల ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ఇబిసి, మైనార్టీ, కాపు విద్యార్థినీవిద్యార్థులకు ఆర్థిక సహాయం అందించటానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ సాధికారిత అధికారి కె.సరస్వతి తెలిపారు. దరఖాస్తులు జూన్ 10లోపు (http://Jnanabhumi.ap.gov.in) జ్ఞానభూమి వెబ్ సైట్‌లో చేయాలన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. విద్యార్థుల రిజిస్ట్రేషన్ కోసం http://Jnanabhumi.ap.gov.in వెబ్ సైట్‌ను సంప్రదించాలని కోరారు.

ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-గన్నవరం

విధి నిర్వహణతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఎయిర్ పోర్ట్ అసిస్టెంట్ కమాండెంట్ ఎం.కె.వి.ఎన్.గుప్తా తెలిపారు. గన్నవరం ఇంటర్నేషనల్ విమానాశ్రయంలో విధులు నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బందికి ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ కమాండెంట్ డా:కె.ఎన్.రావు, ఎయిర్ పోర్ట్ అసిస్టెంట్ కమాం డెంట్ ఎం.కె.వి.యన్.గుప్తా ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడ పైన్ హాస్పిటల్ సౌజన్యంతో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిర్ పోర్ట్ అసిస్టెంట్ కమాండెంట్ గుప్తా మాట్లాడుతూ సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఆరోగ్యం పట్ల అవగాహనతో పాటు మనిషికి తెలియకుండా శరీరంలో వచ్చే కొన్ని మార్పులను తెలుసుకునేందుకు నేడు ఇంటర్నేషనల్ విమానాశ్రయంలో విధులు నిర్వహిస్తున్న వివిధ హోదాల్లో ఉన్న 161 మంది పోలీస్ సిబ్బందికి ఎస్పీఎఫ్ కమాండెంట్ కె.ఎన్.రావు ఆధ్వర్యంలో విజయవాడ పైన్ హాస్పిటల్ వారి సౌజన్యంతో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు కె.అరుముగమ్, ఎస్.కె.మస్తాన్,ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహానాడును జయప్రదం చేయండి : నల్లగట్ల

గుడివాడ : ఈ నెల 27,28,29 తేదీల్లో రాజమండ్రిలో జరగనున్న టిడిపి రాష్ట్ర మహానాడు విజయవంతానికి టీడీపీ శ్రేణులందరూ ఐక్యంగా కృషి చేయాలని గుడివాడ నియోజకవర్గ టిడిపి పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు కోరారు. మంగళవారం స్థానిక నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో భాగంగా జరుగుతున్న మహానాడు తమకు ఎంతో ప్రత్యేకమైనదని ఆయన అన్నారు. మహానాడులో ప్రధానంగా ఈనెల 28వ తేదీన జరిగే ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో ఆయన నడయాడిన గుడివాడ నియోజకవర్గం నుండి వేలాదిగా పార్టీ శ్రేణులు తరలివస్తారన్నారు. గుడివాడ సైకిల్‌ను అమరావతికి పంపడమే ఎన్టీఆర్‌కు నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-ఉయ్యూరు

లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయమని సిఐ బి.భీమేశ్వర రవికుమార్, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి అన్నారు. లయన్స్ క్లబ్ చల్లపల్లి శాఖ అధ్యక్షులు ఏ.ఎల్.ఆర్.కే ప్రసాద్ ఆధ్వర్యంలో చల్లపల్లి బందరు రోడ్డులో బస్టాప్, ఆటో స్టాప్ వద్ద బాటసారులు, ప్రయాణికుల కోసం మజ్జిగ పంపిణీ ఏర్పాటు మంగళవారం చేశారు. చల్లపల్లి సిఐ బివి రవికుమార్, సర్పంచ్ పైడి పాముల కృష్ణకుమారి సంయుక్తంగా ప్రారంభించారు. సిఐ మాట్లాడుతూ మూడేళ్లుగా ఇక్కడ కూలింగ్ వాటర్ చలివేంద్రం ప్రతిరోజూ నిర్వహిస్తున్న నర్రా సాయిబాబును అభినందించారు. మాజీ అధ్యక్షులు ఎస్.జి.ఏ బాషా, వరదా హరిగోపాల్, తగిరిశ సాంబశివరావు, కొల్లిపర మధు, సభ్యులు ఎంవీ కష్ణారావు, మోపిదేవి వెంకటేశ్వరరావు, రాయపాటి రాధాకష్ణ పాల్గొన్నారు.

రోడ్డు దుస్థితితో వాహనదారులకు ఇబ్బందులు

ప్రజాశక్తి-చల్లపల్లి

చల్లపల్లి-విజయవాడ ప్రధాన రహదారిపై నడకుదురు కూడలి రోడ్డులో ఏర్పడిన గుంతలు ప్రమాదంగా మారాయని అధికారులకు ఎన్ని మార్లు మొరపెట్టుకున్నా స్పందించకపోవడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సిపిఎం నేతలు గుంటలో పడిన ఆటోను లేపుతూ నిరసన వ్యక్తం చేశారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి గుంటలు పడటంతో వాహనదారులు , ప్రయాణికు లు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు వెంబడి అవనిగడ్డ-విజయవాడ కరకట్ట బస్సులు, ఇసుక టిప్పర్లు వెళ్లడంతో లోతైన గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా రాత్రి సమయాలలో ద్విచక్ర వాహనదారులు, ఆటోలు ప్రమాదాలు గురౌతున్నాయి. సోమవారం రాత్రి వాటర్ ట్యాంక్ గుంతలో దిగబడడంతో రాత్రంతా వాహనం అక్కడే ఉంది. మంగళవారం జెసిబి సహాయంతో వాటర్ ట్యాంక్ గుంతలో నుండి బయటకు తీయడంతో ప్రమాదం ఏ రూపంలో ఉన్నదో అర్థమవుతుంది. నిత్యం ఈ మార్గంలో ప్రయాణించే అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఈ గుంతలు కనబడటం లేదా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

గుంతలో దిగబడిపోయిన లారీ

చెరువు గట్టు ఆక్రమణ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మచిలీపట్నం పోలీసులు, అధికారులు రెవెన్యూ యంత్రాంగం సిఎం కార్యక్రమాలలో నిమగ్నమై ఉండగా ఎవరూ అడ్డుపడరనే దురుద్దేశంతో ఏకంగా మంచినీటి చెరువు గట్టు ఆక్రమణకు తెగబడ్డారు. మచిలీపట్నం మండలం భోగిరెడ్డిపల్లిలో ఎస్సీ కాలనీ వాసుల మంచినీటి చెరువునుసోమవారం సీఎం సభకు వెళ్లి వచ్చేలోపు చెరువు గట్టును తవ్వేసిన బడే యావాదిరావు పై చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు డిమాండ్ చేశారు.ఎస్సీ కాలనీ వాసులకు తరతరాలుగా వారసత్వంగా వస్తున్న చెరువు గట్టును కొంత మేర ప్రొక్లైన్ తో తవ్వి తన పొలంలో కలుపుకున్నారని ఇదేమని అడిగిన ఎస్సీ వాసులపై దౌర్జన్యం చేస్తున్నారన్నారు. మహిళలపై కూడా దౌర్జన్యానికి పాల్పడిన ఆక్రమణదారుడు పై కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని తాలుకా ఎస్ఐ చాణక్య కు భోగిరెడ్డిపల్లి ఎస్సీ కాలనీ వాసులు పిర్యాదు చేశారు. విచారణ చేసి తగు న్యాయం చేస్తామని ఎస్ఐ తెలిపారు.

రేపటి నుంచి నీటి సరఫరా బంద్

ప్రజాశక్తి-పెడన

పాత పైపు లైనును, కొత్త పైపులైనును అనుసంధానం చేయనున్న సందర్భంగా ఈనెల 25, 26 తేదీల్లో పెడన పురపాలక సంఘం అన్ని వార్డులలో వాటర్ సప్లైను నిలుపుదల చేస్తున్నామని పెడన మున్సిపల్ చైర్పర్సన్ బల్ల జ్యోష్ణరాణి గంగయ్య, కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. పెడన పట్టణంలోని 1 నుండి 23 వార్డుల్లో వేసవిలో త్రాగునీరు సప్లై చేయు నిమిత్తం తరకటూరు చెరువు నుండి గూడూరు మీదుగా పెడన హెడ్ వాటర్ వర్క్స్ కు వచే వాటర్ సప్లై పైపు లైనుకు తరుచుగా లీకులు వస్తున్నాయని పేర్కొన్నారు. వచ్చే వాటర్ సప్లై తగ్గుతున్న నేపథ్యంలో పాత పైపులైను బదులుగా క్రొత్త పైపులైన్ల ద్వారా గూడూరు నుండి పెడన హెడ్ వాటర్ వర్క్సుకు వాటరును సప్లై చేయటానికి పనులు చేస్తున్నామని పేర్కొన్నారు.

కొత్తరకం విత్తనాల కిట్లు అందజేత

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

కదిరి వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో అభివృద్ధి చేసిన వేరుశనగ కదిరి-లేపాక్షి 1812 రకం కొస్తా జిల్లాల్లో మినీ కిట్స్ రూపంలో సరఫరా చేస్తుందని మచిలీపట్నం మండల వ్యవసాయాధికారి జీ వీ శివప్రసాద్ తెలిపారు.కదిరి-లేపాక్షి రకం ప్రధాన ప్రయోజనం 28 శాతం ప్రోటీన్లు, 51 శాతం నూనెను కలిగి ఉంటుందన్నారు. కె-6 రకంలో 48 శాతం ఉంటుందన్నారు. విత్తనాన్ని రాష్ట్రంలో అభివృద్ధి చేయగా, గుజరాత్ రైతులు, వ్యాపారులు ఆసక్తిని కనబర్చారన్నారు. గత రెండేళ్లలో, అది అక్కడ విస్తారమైన ప్రాంతాలకు విస్తరించిందన్నారు. నీటిపారుదల పరిస్థితుల్లో సగటున 38 నుండి 40 బస్తాలు లభించాయని తెలిపారు. ఇది జాతీయ స్థాయిలో అత్యధికమని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లో వేరుశెనగ విత్తనం కరువును తట్టుకోగలదన్నారు. కోతకు ముందు అకాల వర్షపాతం కారణంగా పొలాలు ముంపును తట్టుకోగలుగుతాయన్నారు. కదిరి లేపాక్షి వేరుసెనగ విత్తనాలు చిరు సంచులు రూపంలో మండలంలోని అభ్యుదయ రైతులకు ప్రయోగాత్మకంగా సాగు చేయటానికి నూరు శాతం సబ్సిడీపై రైతులకు వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చూడామణి చేతులమీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల లోని రైతులు నాగేంద్రం,వి ఏ ఏ లు మహాలక్ష్మి ,ప్రసన్న, ఖాసీం, ఝాన్సీ పాల్గొన్నారు.

ప్రతిపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలి : కొమ్మాకోట్లు

ప్రజాశక్తి-గన్నవరం

రాష్ట్రంలో వైఎస్సార్‌సిపి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి సోషల్ మీడియా కార్యకర్తలు కీలక పాత్ర పోషించారని, వారికి తగిన గుర్తింపు ఇచ్చి, ప్రోత్సహిస్తామని ఆ పార్టీ సీనియర్ నాయకులు, గొల్లపూడి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కొమ్మా కోటేశ్వరరావు (కోట్లు) అన్నారు.మంగళవారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ ఆదేశాల మేరకు స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో సోషల్ మీడియా కో ఆర్డినేటర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.కార్యకర్తలతో దాదాపు మూడు గంటలపాటు సమావేశమై వారి అభిప్రాయాలను సావధానంగా విన్నారు. అనంతరం కొమ్మా కోట్లు మాట్లాడుతూ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం జగన్ ఆదేశించారన్నారు. అందుకు అనుగుణంగా స్థానిక ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ సోషల్ మీడియా సైనికులకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి శ్రమకి తగిన గుర్తింపునిస్తూ వారికి అండగా నిలుస్తారన్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలలో వెళ్లేలా ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను కూడా ధీటుగా తిప్పికొట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు అవిర్నేని శేషగిరిరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే వంశీ మోహన్ గెలుపే లక్ష్యంగా అందరూ కృషిచేయాలన్నారు.

వలంటీర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి, కార్పొరేటర్లు

వాలంటీర్లకు సత్కారం

ప్రజాశక్తి-భవానీపురం: ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి వలంటరీ వ్యవస్థ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు ప్రశంసించారు. స్థానిక 39వ డివిజన్ గుప్త సెంటర్ షాదీ ఖానాలో 37, 39, 40, 41, 42 డివిజన్ల వార్డు వలంటీర్లను మంగళవారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు గుడివాడ నరేంద్ర రాఘవ, యరడ్ల అంజనేయ రెడ్డి, ఇర్ఫాన్, జైన్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్ కొఠారి, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ తనుబుద్ది చంద్రశేఖర్‌రెడ్డి, కాళహస్తి ధర్మకర్త కేసరి చిన్న సుబ్బారెడ్డి, పోతిరెడ్డి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవినాష్‌రెడ్డి అరెస్టును అడ్డుకోవడం సరికాదు : పోతిన

ప్రజాశక్తి-భవానీపురం: అవినాష్‌రెడ్డి అరెస్టు కాకుండా సీఎం జగన్మోహన్ రెడ్డి ఎందుకు అడ్డుపడుతున్నారని జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ మంగళవారం తన కార్యాలయం నుంచి మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ప్రశ్నించారు. ఎంపీ అవినాష్ రెడ్డి అరెస్ట్ విషయంలో సీఎం జగన్మోహన్ రెడ్డి ఎందుకు అడ్డుపడుతున్నారో సకల శాఖ మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి విలేకరుల సమావేశం పెట్టి రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సిబిఐ అధికారులు ఎంపీ అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేయడానికి వస్తే రాష్ట్ర పోలీసులు ఎందుకు సహకరించట్లేదని, దీని మీద డిజిపి స్పందించాలని అన్నారు. కర్నూల్‌లోని ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో ఎంపీ అవినాష్ రెడ్డి గూండాలు ఇష్టానుసారం హల్చల్ చేస్తున్నారని, మీడియా మీద దాడులు చేస్తున్నా, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నా ఎందుకు డిజిపి ఇవన్నీ నియంత్రించలేకపోతున్నారని ప్రశ్నించారు. తక్షణమే కర్నూల్‌లో శాంతిభద్రతలను పరిరక్షించాలని కోరారు.

వైసిపి సంబరాలు

ప్రజాశక్తి-భవానీపురం: వైసిపి అధికారంలోకి వచ్చి నేటికీ నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం వైసిపి నాయకులు ఆకుల శ్రీనివాస్ నాయకత్వంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వైసిపి రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం జగన్ రాష్ట్రంలో ఉన్న ప్రజలకు సంక్షేమ పథకాలు, రాజ్యాధికారంలో సింహభాగం బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు వాటా ఇచ్చి సామాజిక మహావిప్లవాన్ని ఆవిష్కరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పూర్ణచంద్రరావు, మురళి, చంటిబాబు, పర్వేజ్, చిన్న , మధు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-గంపలగూడెం: కనుమూరులోని నూతనంగా నిర్మితమవుతున్న సిసి రహదారులను స్థానిక ఎంపీడీవో వై పి రెడ్డి మంగళవారం పరిశీలించారు. గత రెండు నెలల నాడు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల్లో భాగంగా గ్రామ అభివృద్ధికి గాను 20 లక్షల రూపాయలు తిరువూరు ఎమ్మెల్యే కే రక్షణనిధి మంజూరు చేశారు. ఆ నిధులతో గ్రామంలో నేడు ఐదు సిమెంటు రహదారులను నిర్మిస్తున్నారు. వీటిని పరిశీలిస్తూ నాణ్యమైన రీతిలో రహదారి నిర్మాణం ఉండాలని ఎంపీడీవో వైపిరెడ్డి అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు చెరుకు భాస్కర్ రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గాయత్రి, గ్రామ కార్యదర్శి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వాంబే కాలనీ వద్ద అండర్ బ్రిడ్జి నిర్మించాలి : సిపిఎం

ప్రజాశక్తి-సింగ్‌నగర్

వాంబేకాలనీలో అండర్ బ్రిడ్జి నిర్మాణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాన్ని, రైల్వే పోలీసుల వేధింపులు, దౌర్జన్యాలను నిరసిస్తూ మంగళవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ రైల్వే బ్రిడ్జి నిర్మించకపోగా రైలు కట్ట దాటుతున్న స్థానికులు, పేదలపై రైల్వే పోలీసులు దౌర్జన్యం చేస్తున్నారని, అక్రమంగా నిర్బంధించి రైల్వే కోర్టులో పెట్టి 1100 రూపాయలు వరకు ఒక్కొక్కరిపై ఫైను వేస్తున్నారని, ఇదేమి దుర్మార్గమని అన్నారు. తమ వద్ద నుండి ఫోన్లు లాక్కుంటున్నారని, ఆరు నెలలు జైలు శిక్ష వేస్తామని బెదిరిస్తున్నారని స్థానికులు చెబుతున్నారన్నారు. రోజుల తరబడి స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిప్పడంతో తాము పనులు కోల్పోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. వందే భారత్ రైలుకు రక్షణ పేరుతో మోహరిస్తున్న రైల్వే పోలీసులు పేదలపై దౌర్జన్యం చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. 20 సంవత్సరాల నుంచి అండర్ బ్రిడ్జి నిర్మిస్తామని హామీ ఇచ్చి మాట తప్పిన పాలకులది నేరం కాదా అని ప్రశ్నించారు. నడిస్తే ఫెనాల్టీలు వేయడం అమానుషమన్నారు. పేదలు ఉపాధి లేక, ఆదాయం చాలక నానా అవస్థలు పడుతుంటే ఉపశమనం కలిగించాల్సిన ప్రభుత్వాలు పేదలను నిర్బంధించి భయభ్రాంతులకు గురిచేయడం గర్హనీయమన్నారు. విజయవాడ నగరాన్ని పాలకులు అన్ని విధాల అధోగతి పాలు చేస్తున్నారన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు రాష్ట్ర ప్రణాళికా సంఘానికి ఉపాధ్యక్షుడుగా ఉన్నా నగరానికి, నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని విమర్శించారు. ఒక్క ఫ్లై ఓవర్ బ్రిడ్జి కూడా నియోజకవర్గంలో కొత్తగా నిర్మించలేదని, అర్ధాంతరంగా ఆగిపోయిన వాటిని పూర్తి చేయలేదని అన్నారు. గుణదల, మధురా నగర్ బ్రిడ్జిలు మొండిగోడలతో మిగిలిపోయాయన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రచార ఆర్బాటం తప్ప అభివృద్ధిపై దృష్టి పెట్టలేదన్నారు. ఎన్నికల సంవత్సరంలోనైనా బ్రిడ్జిల నిర్మాణంపై దృష్టి పెట్టాలన్నారు. రైల్వే పోలీసుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. వాంబేకాలనీ రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి రమణరావు, కె దుర్గారావు, సిహెచ్ శ్రీనివాస్, పీర్ సాహెబ్, సాంబిరెడ్డి, కళ్యాణ్, ఓంకార్, అప్పన్న, రాంబాబు, మహేష్ పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి-భవానీపురం: శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠం ప్రాంగణంలో మంగళవారం సువాసిని పూజలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాకుళంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవి ఆలయం (దేవి ఆశ్రమం) పీఠాధిపతులు శ్రీ తేజోమూర్తుల బాలభాస్కరశర్మ ముఖ్య అతిథిగా పాల్గొని సంప్రదాయం ప్రకారం ఈ వేడుకకు మార్గదర్శకత్వం వహించారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త యాబలూరి లోకనాథ్ శర్మ, విమలాదేవి దంపతులు, శ్రీ కరుమారి దాసు, తేజోమూర్తుల బాలభాస్కరశర్మ, మాజీ మంత్రి సిద్దా రాఘవరావు సతీమణి లక్ష్మీ పద్మావతి పాల్గొన్నారు. 1008 మంది సువాసినిలకు చీర, జాకెట్, పసుపు కుంకుమ తదితర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్, బెవర రాము, సయ్యద్ అప్పలస్వామి కళాశాల కార్యదర్శి రాంపిళ్ల జయప్రకాష్, శ్రీ మాత లలిత మండలి రథసారథి కోడూరి సుందరి, చంద్రకళ, కొండపర్తి పార్వతి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వేలాది మందికి అన్నదానం నిర్వహించారు.

మల్లేశ్వరస్వామి ఆలయాన్ని త్వరగా నిర్మించాలి : పరమేశ్వరప్ప

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గగుడి అభివృద్ధి పనులలో భాగంగా గత కొంతకాలంగా జరుగుతున్న మల్లేశ్వరస్వామి ఆలయాన్ని త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని రాష్ట్ర దేవాదాయ శాఖ స్థపతి పరమేశ్వరప్ప ఆలయ ఇంజనీరింగ్, కాంట్రాక్టర్లకు తెలిపారు. ఈ నేపథ్యంలో మంగళవారం నిర్మాణంలో ఉన్న శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయ ప్లాన్ మరియు పనులను రాష్ట్ర దేవాదాయశాఖ స్థపతి పరమేశ్వరప్ప పరిశీలించి పనుల స్టేటస్, విగ్రహాలల తయారీ, నవగ్రహ ఆలయ నిర్మాణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మిస్తున్న ఆలయ పనులలో ఆలయ శిల్పు పని పూర్తయి శిఖరం పనులు జరుగుచున్నాయని స్థపతికి అధికారులు తెలియజేశారు. ఆలయ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కాంట్రాక్టరు వారికి కొన్ని సూచనలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో దుర్గగుడి ఇఇ దర్శముళ్ల భ్రమరాంబ, ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, కార్యనిర్వాహక ఇంజనీర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ విజేతలకు అభినందన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

గుంటూరు జిల్లా తెనాలి నారాయణ స్కూల్ నందు ఈ నెల 20, 21 తేదీలలో రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో జగ్గయ్యపేట పట్టణం 14వ వార్డు విలియంపేటకు చెందిన అన్నెపాక నరసయ్య కుమారుడు అన్నెపాక నవీన్, జగ్గయ్యపేట పట్టణం 22 వ వార్డు తెలుగుదేశం పార్టీ వార్డు కౌన్సిలర్ గొట్టే నాగరాజు కుమారుడు గొట్టే సురేష్ లు పాల్గొన్నారు. ఈ పోటీలలో 53 కేజీల విభాగం జూనియర్స్ లో అన్నెపాక నవీన్ ప్రథమ స్థానం గోల్డ్ మెడలను కైవసం చేసుకున్నారు, 83 కేజీల విభాగం సబ్ జూనియర్స్ లో ద్వితీయ, తతీయ స్థానాలను (సిల్వర్ మెడల్స్) గొట్టే సురేష్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం నవీన్, సురేష్ లు పట్టణంలో మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ నవీన్, సురేష్ లను రాష్ట్రస్థాయి నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరిచి మంచి పేరు తీసుకురావాలని వారిని అభినందించారు. ఈ సందర్భంగా నవీన్, సురేష్ లు వారికి ఆర్థికంగా సహాయం చేస్తున్న రాజగోపాల్ కి, కోచింగ్ ఇస్తున్నటువంటి ఐ జిమ్ కోచ్ దినేష్, కొండ లకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, గింజుపల్లి రమేష్, కానూరి కిశోర్ బాబు, పేరం సైదేశ్వర రావు, నకిరకంటి వెంకట్, గొట్టే నాగరాజు, మెడక కోటేశ్వరరావు, మారేపల్లి శౌరి, దర్శి విజయ నరసింహారావు, పసుపులేటి శ్రీనివాసరావు, మల్లెల కనకరాజు, నరసయ్య, కరిసే సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ హృదయ్ భవన్ పనులు పరిశీలన

ప్రజాశక్తి-విజయవాడ: బందర్ రోడ్డులోని నిర్మల్ హృదయ్ భవన్ సివిల్ వర్క్సును సత్వరమే పూర్తి చేసి, ప్రారంభోత్సవానికి సిద్దంగా ఉంచాలని ఇంజినీరింగ్ అధికారులను నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. రాఘవయ్యపార్కు పక్కన ఉన్న నిర్మల్‌హృదయ్ భవన్ సివిల్ వర్క్సును కమిషనర్ మంగళవారం పరిశీలించారు. భవన్ సివిల్ వర్క్సుతో పాటుగ్రీనరీ, డ్రైనేజ్ తదితర వర్క్సును వెంటనే పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు. నిర్మల్ వదయ్ భవన్ కూడలి వద్ద జరుగుతున్న డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన కమిషనర్ డ్రైనేజీ పనులు వెంటనే పూర్తి చేయడంతో పాటు డ్రైనేజీలో ఎటువంటి చెత్త చెదారం పడకుండా చూడాలని కాంట్రాక్టర్లను కమిషనర్ ఆదేశించారు. డ్రైనేజీలో మురుగునీరు సక్రమముగా ప్రవహించే చూడాలని అన్నారు. కాంపౌండ్ గోడకు అందమైన చిత్రాలు వేయించాలని అన్నారు. నిర్మల్ వదయ్ భవన్‌లోపల, వెలుపల గ్రీనరీ మొక్కలను, మొక్కల కుండిలను ఏర్పాటు చేసి పచ్చదనం పెంపుకు చర్యలు తీసుకోవాలని ఎ.డి.హెచ్.ను కమిషనర్ ఆదేశించారు.

బాదంపాలు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పట్టణంలోని పాత మున్సిపల్ సెంటర్ లో జగ్గయ్యపేట పద్మశాలి సంక్షేమ సంఘం సేవా కార్యక్రమంలో భాగంగా 33 వ రోజు మంగళవారం తుమ్మా మహేష్ సహకారంతో ఉచితంగా చల్లటి బాదంపాలు మూడు వేల మందికి అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గయ్యపేట ఎస్సై రామారావు పాల్గొని బాటసారులకు, పాదచారులకు, ప్రయాణికులకు బాదంపాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు పెనుమల్లి చంద్రమౌళి, సంఘ పెద్దలు మునిని శివ, అల్లి రవి చంద్, యాపిల్ శీను, కుప్పడపు సురేష్, బొట్ల వీరభద్రం, పొట్లబత్తిన రఘునాథ్, సంగేపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట గ్రేడ్ 1 శాఖా గ్రంథాలయం నందు 16వ రోజు మంగళవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12. గంటల వరకు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం నిర్వహించారు. మొదటగా విద్యార్థులచే పుస్తక పఠనం చేయించారు. తదుపరి పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే శ్రీమతి నర్మద విద్యార్థులకు జనరల్ నాలెడ్జి పై అవగాహన కల్పించారు. అనంతరం యోగ పై శ్రీమతి లీలావతి విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దోసపాటి నాగేశ్వరరావు, గ్రంథపాలకురాలు శ్రీమతి ఆలేటి ప్రభ, గ్రంథాలయ సిబ్బంది శ్యామల, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

29న ఉపాధి కూలీల సమస్యలపై రాయబారం

ఘంటసాల మండలంలో

కోడూరు మండలంలో

మొవ్వ మండలంలో

మోపిదేవి మండలంలో

ప్రజాశక్తి-యంత్రాంగం

ఉపాధి హామీ చట్టం ద్వారా పనిచేస్తున్న కూలీలకు కనీస వేతనాలు ఇవ్వాలని, పని ప్రదేశాల్లో రక్షణ చర్యలు చేపట్టాలని, పనిదినాలు పెంచాలని కేంద్రప్రభుత్వాన్ని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు నాయకులు డిమాండ్‌చేశారు. **మోపిదేవి :** ఉపాధి హామీ పథకం కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మోపిదేవి మండల పరిధిలోని గొల్లపాలెంలో కూలీల వద్దకు వెళ్లి నాయకులు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయకార్మిక సంఘం జిల్లా నాయకులు బండి ఆదిశేష మాట్లాడుతూ కూలీలకు వంద రోజులు పనులు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో కూలీలకు పలుగు, పార, టెంట్ హౌస్, సమ్మర్ అలవెన్స్ ఇచ్చేవారన్నారు. ప్రస్తుతం ఇవ్వడం లేదన్నారు. ప్రతి జాబ్ కార్డుదారుడికి వంద రోజులు పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈనెల 29వ తేదీన నిర్వహించ తలపెట్టిన చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయాలని కూలీలను నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మద్దాల వెంకటేశ్వరరావు, బెజవాడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.గన్నవరం : ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలని సంతకాలు సేకరించి సచివాలయం సిబ్బందికి సమర్పిస్తున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కళ్ళం వెంకటేశ్వరరావు తెలిపారు. బి బి గూడెంలో జరిగిన కూలీల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీల్లో వ్యవసాయ కార్మికుల సమస్య స్థితిగతులపై సంతకాలు చేయించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈనెల 29న చలో కలెక్టరేట్‌కు కూలీల తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మల్లంపల్లి ఆంజనేయులు, బెజవాడ తాతబ్బాయి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **కోడూరు :** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కార్డుదారులకు 100 రోజుల పని దినాన్ని కల్పించాలని, ఉపాధి కూలీ రూ.600 లకు పెంచాలని పలుగు, పార, టెంట్, మంచినీళ్లు, సమ్మర్ అలవెన్స్, మెట్లకు పారితోషకం కొనసాగించాలని కోరుతూ 29న మచిలీపట్నం కలెక్టరేట్ వద్ద జరిగే సామూహిక రాయబారం కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేసే కార్మికులందరూ హాజరై జయప్రదం చేయాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రఘు పిలుపునిచ్చారు. మంగళవారం కోడూరు మండలంలోని విశ్వనాథపల్లి, నారే పాలెం గ్రామాల్లో ఉపాధి హామీ పథకం లో పనిచేసే కార్మికుల వద్దకు రఘు కోడూరు మండలం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులతో కలిసి పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పోలబత్తిన మోహనరావు, మెండు బాలకృష్ణ, కోపనాతి తాతయ్య, దిడ్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **మొవ్వ :** ఈ నెల 29 న తలపెట్టిన కలెక్టర్‌తో సామూహిక రాయభారం కార్యక్రమానికి ఉపాధి కార్మికులు అధిక సంఖ్యలో తరలిరావాలని కౌలు రైతు కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు పిలుపునిచ్చారు. మంగళవారం మొవ్వ మండలంలోని పెదసనగల్లు, భట్లపెనుమర్రు గ్రామాలలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించి కార్మికులతో ఇష్టాగోష్టి నిర్వహించారు. **ఘంటసాల :** ఘంటసాల మండలం ఎండకుదురు శివారు జీలగలగండి కాలనీలో ఉపాధి హామీ పథకం పని ప్రదేశాన్ని కౌడ్ రైతు సంఘం జిల్లా నాయకులు వాకా రామచంద్ర రావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతి నవీనుకుమార్, మేట్లు గెద్దం పద్మావతి, ఐనంపూడి కస్తూరావు, సోమరోతు ప్రసాద్, చెన్నం పున్నయ్య, కత్తుల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రజాశక్తి - మొవ్వ

మొవ్వ మండలం మంత్రిపాలెం శివారు సూరసానిపల్లె రహదారి అభివృద్ధి పనులకు మంగళవారం పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ శంకుస్థాపన చేశారు. నిడుమోలు లాకు ఆర్ అండ్.బిరహదారి నుంచి సూరసానిపల్లె వరకు1.6 కిలోమీటర్ల రహదారిని తారు రోడ్డుగా అభివృద్ధి పర్చటానికి పనులను ప్రారంభించారు. పామర్రు శాసనసభ్యులు అనిల్ కుమార్ అభ్యర్థన మేరకు సీఎండిఎఫ్ (ముఖ్యమంత్రి అభివద్ది నిధులు) నుంచి రూ.70 లక్షలు, మండల పరిషత్ నుంచి రూ.5.75 లక్షలతో ఈ రహదారిని అభివృద్ధి చేయనున్నారు.

ఈకార్యక్రమంలో సర్పంచ్ పంది కృష్ణ, ఎంపీపీ కొండేటి ఇందిర, జడ్పీటిసి రాజులపాటి పార్వతి, ఎంపీటీసీ కాకుమానుశ్రీలక్ష్మి, తహశీల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, పి. ఆర్. డి.ఈ.టి శ్రీనివాసరావు, ఏఈ బి రామారావు, హౌసింగ్ ఏఈ వి భాస్కరరావు, పంచాయతీ ఇంచార్జి గ్రేడ్ వన్ కార్యదర్శి ఎం.ఎన్.ఎస్. మూర్తి, సచివాల ఇంజనీరింగ్ అసిస్టెంట్ జీవన్, పంచాయతీ పాలకమండలి సభ్యులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

హనుమంతపురం సర్పంచ్ రాంబాబు

ప్రజాశక్తి-పమిడిముక్కల

పేదల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పమిడిముక్కల మండలం హనుమంతపురం గ్రామ సర్పంచ్ కలపాల రాంబాబు చెప్పారు. గ్రామంలో బోరుబావి నిర్మాణ పనులను పమిడిముక్కల మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్‌తో కలిసి కలపాల రాంబాబు పరిశీలించారు.

పనులను పర్యవేక్షిస్తున్న కలపాల రాంబాబు, కొడమంచిలి మహేష్

ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం నవరత్న పథకాల ద్వారా అన్ని తరగతుల ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. హనుమంతపురం గ్రామపంచాయతీ పరిధిలో తాగునీటి అవసరాల నిమిత్తం ఎంపిటీసీ నిధులతో బోరుబావి ఏర్పాటుచేస్తున్నామన్నారు. పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ హనుమంతపురం గ్రామానికి సచివాలయం, వెల్నెస్ సెంటర్, రైతు భరోసా కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారన్నారు. నాడు-నేడు, అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, ఫీజురీయింబర్స్‌మెంట్, ఆసరా, చేయూత వంటి పథకాలతో అన్ని తరగతుల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా జగనన్న వైస్సార్‌కాలనీల్లో ఇళ్ల నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

నేటి నుంచి గంగానమ్మ జాతర మహోత్సవాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండలంలోని వడ్లమన్నాడు గ్రామంలోని గంగానమ్మ జాతర మహోత్సవాలు ఈనెల 24 నుంచి 28వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు గంగానమ్మ జాతర కమిటీ మంగళవారం తెలిపింది. మంగళవారం రాత్రి పొలిమేరలో ఆనకట్టుట వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. యదం జరుగును. బుధవారం ఉదయం ఊరేగింపు, రాత్రికి మారెమ్మను సాగనంపే కార్యక్రమం, గురువారం ఉదయం పోతురాజు గంగానమ్మ ఊరేగింపు, శుక్రవారం జలబిందెల వసంతం, రాత్రికి కనకదుర్గ అమ్మవారి ఊరేగింపు, శనివారం యాత్రికుల మొక్కులు, ఆదివారం అమ్మవారిని కొర్ల బండితో ఊరేగింపు వంటి కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లుగా పేర్కొంది. ప్రధాన పూజారి రామారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతాయని ప్రతినిధులు తెలిపారు. 27 సంవత్సరాల తర్వాత గంగానమ్మ జాతర మహోత్సవాలను ఐదురోజులపాటు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

ఎంఎల్ఎ కైలే సంతాపం

ప్రజాశక్తి-పెదపారుపూడి

పెదపారుపూడి మండలంలోని పాములపాడు శివారు దూలవానిగూడేనికి చెందిన చిగురుపాటి పృథ్వీ (26)

కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న కైలే అనిల్‌కుమార్

సోమవారం సాయంత్రం విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ మంగళవారం భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, వైసిపి సీనియర్ నాయకులు గోళ్ళ సోమేశ్వరరావు, గ్రామ సర్పంచ్ ప్రతిపాటి హర్షవర్ధన్ రావు, చిగురుపాటి శ్రీధర్, నామ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం)

బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో పేద బాల బాలికలకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ అందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో యునైటెడ్ ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉచిత వేసవి కంప్యూటర్ శిక్షణా శిబిరాన్ని ఏర్పాటుచేశారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవటం ద్వారా విద్యార్థులు కంప్యూటర్‌ను నేర్చుకోవచ్చునని యూఎఫ్ఓ వ్యవస్థాపకుడు బొల్లెద్దు భాగ్యరాజు తెలిపారు. వీరవల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లోని విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా వీరవల్లి బి ఎస్ యన్ ఎల్ ఆఫీస్ ముందు యునైటెడ్ ఫ్రెండ్స్ కార్యాలయంలో ఈ శిక్షణ ఏర్పాటుచేసినట్లు యూఎఫ్ఓ టీం సభ్యులు తెలిపారు.

మహానాడును విజయోత్సవంగా నిర్వహిస్తాం

చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్న వెనిగండ్ల

ప్రజాశక్తి - గుడివాడ

రాజమహేంద్రవరంలో ఈ నెల 27, 28 తేదీల్లో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడును ఒక విజయోత్సవంగా నిర్వహిస్తామని టీడీపీ నేత వెనిగండ్ల రాము చెప్పారు. మంగళవారం గుడివాడలో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ మహానాడు-2023 నిర్వహణకు సంబంధించి పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అనుభవం, నిష్టాతులతో కూడిన 15 కమిటీలను నియమించారన్నారు. 27న పార్టీలోని బూత్ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు అన్ని విభాగాలతో సదస్సులను నిర్వహిస్తారన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బలోపేతం, మహానాడులో ప్రకటించాల్సిన తీర్మానాలపై చర్చిస్తారన్నారు. 28న దేశ, విదేశాల నుండి వచ్చే దాదాపు 15 లక్షల మందితో బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఎన్నికలు ఏడాది కాలంలో రానున్న నేపథ్యంలో రాజమహేంద్రవరంలో జరుగుతున్న మహానాడుకు ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. ఇటీవల జరిగిన పట్టభద్రులు, ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ వరుస విజయాలను నమోదు చేసిందన్నారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలకు రాజకీయ కేంద్రంగా ఉన్న రాజమహేంద్రవరంలో టీడీపీ మహానాడు నిర్వహించడం పార్టీకి శు భపరిణామమని చెప్పారు. తెలుగుదేశం పార్టీకి ఉభయగోదావరి జిల్లాలు కంచుకోట అని అన్నారు. 2014 ఎన్నికల్లో పశ్చిమగోదావరి జిల్లాలో 15 స్థానాలకు గాను 14 స్థానాల్లో టీడీపీ గెలుపొందిందని తెలిపారు. మిగిలిన ఒక్క స్థానాన్ని కూడా తెలుగుదేశంతో పొత్తులో ఉన్న బీజేపీ విజయం సాధించిందన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న మొత్తం 19 స్థానాల్లో 12 టీడీపీ, ఒకటి బీజేపీ గెల్చుకున్నాయన్నారు. 2019 ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు ఎదురైనప్పటికీ పార్టీ క్యాడర్లో ఎక్కడా ఆత్మస్థైర్యం తగ్గలేదన్నారు. 2024 ఎన్నికల్లో ఉభయగోదావరి జిల్లాల్లోని అన్ని స్థానాలను గెల్చుకుంటామన్నారు.

రాష్ట్రంలో జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. బాదుడే బాదుడు కార్యక్రమాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లగలిగామన్నారు. చంద్రబాబు నాయకత్వంలో జరుగుతున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తోందన్నారు. 2024 ఎన్నికలే లక్ష్యంగా టీడీపీ ఎన్నికల మేనిఫెస్టో ఉంటుందని ఇప్పటికే చంద్రబాబు సంకేతాలిచ్చారన్నారు. ప్రజలందరికీ చేరువయ్యే పథకాలతో మేనిఫెస్టోను రూపొందించే దిశగా చంద్రబాబు కసరత్తు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు లేకుండా, ఆదాయాన్ని అందరికీ పంచే విధంగా పథకాలకు రూపకల్పన జరుగుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రభంజనంలా దూసుకుపోతోందన్నారు. రాజమహేంద్రవరంలో జరిగే టీడీపీ మహానాడు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని వెనిగండ్ల అభిప్రాయపడ్డారు.

ప్రజాశక్తి విలేకరి దాసరి కామేశ్వరరావు మృతి

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. సిపిఎం మండల సీనియర్ నాయకులు గుంటక చిన వెంకట రెడ్డి, జి.వి.రంగారెడ్డి, నాయకులు సత్య శ్రీనివాసరావు, దుర్గారావు తదితరులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

ఎంఎల్ఎ వంశీ దిగ్భ్రాంత్రి

దాసరి కామేశ్వరరావు మరణం పట్ల గన్నవరం ఎంఎల్‌శ్రీ వల్లభనేని వంశీమోహన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైసిపి నాయకులు కొమ్మ కోటేశ్వరరావు సంతాపం తెలిపారు. మండలంలోని పలువురు టిడిపి నాయకులు కామేశ్వరరావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు.

ఎపిడబ్ల్యుజెఎఫ్ సంతాపం

సీనియర్ పాత్రికేయులు దాసరి కామేశ్వరరావు మృతికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు, కార్యదర్శి ఒ.శాంతి, విజయవాడ నగర అధ్యక్షులు కె.సాంబశివరావు (కలిమిశ్రీ), కృష్ణాజిల్లా అధ్యక్ష కార్యదర్శులు జె.వెంకటప్పయ్య, వై.శ్రీనివాసరావు తదితరులు సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలమా రామారావు, రాష్ట్ర నాయకులు షేక్ ఖాజావలి, నగర కార్యదర్శి ఎం.బి.నాథన్, నగర నాయకులు వి.హెచ్.రాజు ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు.

జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సంతాపం

ది విజయవాడ జర్నలిస్ట్స్ మ్యూచివల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ సిఇఒ ఎస్.వెంకట్రావు, అధ్యక్షులు చిగురుపాటి సతీష్‌బాబు సంతాపం తెలిపారు. సతీష్‌బాబుతోపాటు సీనియర్ జర్నలిస్ట్ వడ్లమూడి పద్మ ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు.

మహారాజశ్రీ విజయవాడ 2వ అదనపు సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఇ.పి. నెం. 46/2020 ఇన్ ఓ.యస్.నెం. 1137/2005

బిట్వీన్
టి.వి.వి.ఎస్.శంకరప్రసాద్ .... డిహెచ్ఆర్
అండ్
టంకసాల వెంకటేశ్వరరావు ... జెడిఆర్

పై నెంబరు ఇ.పి.లో డిహెచ్ఆర్‌కు జెడిఆర్ ఇవ్వవలసిన డిక్రీ బాకీ క్రింద లోగడనే ఫైలు జప్తు జరిగి సదరు జెడిఆర్‌కు సంపూర్ణ హక్కు భుక్తములలో వున్న యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని వేలం వేయుటకు శ్రీ కోర్టువారు ది. 06-07-2023వ తేదీకి వాయిదా వేసినారు. కనుక వేలంపాటలో పాల్గొనదలచిన వారు ది. 06-07-2023వ తేదీన పై కోర్టువారి ఎదుట 10-30 గం.లకు హాజరు కాగలరు.

వేలం కావలసిన స్థిరాస్తి షెడ్యూలు

కృష్ణాజిల్లా (ప్రస్తుతం ఎన్‌టిఆర్ జిల్లా) విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడు గ్రామపంచాయతీలోని ఎనికేపాడు గ్రామ పాత డి.నెం.8-42, కొత్త డి.నెం.10-136, Asst No. 2111/ లో 0.08 సెంట్లలో ఆర్‌సిసి బిల్డింగ్ మరియు రెండు గదుల రేకుల షెడ్డు స్థలంలో 0.05 సెంట్ల స్థలము ఫైలు జప్తు జరిగి వేలం కావలసిన ఆస్తికి హద్దులు :
తూర్పు : కోనేరు వెంకటేశ్వరరావు గారి ఆస్థి
దక్షిణం : ఎం.గంటయ్యగారి ఆస్థి
పడమర : ఉమ్మపు సాంబశివరావుగారి ఆస్థి
ఉత్తరం : మట్టా రోహిణి గారి ఆస్థి (పూర్వం పంచాయతీ బజారు)
పై నాలుగు హద్దుల మధ్య 0.05 సెంట్ల ఖాళీ స్థలము అందులోని ఆర్‌సిసి బిల్డింగ్‌కు అన్ని యీజ్‌మెంటు హక్కులతో సహా
ఎన్‌బి : ఇ.సి. దాఖలా అన్యాక్రాంతములు లేవు
ఎం.సి. దాఖలా పంచాయతీకి పన్ను బకాయిలు లేవు.
అమీనా విలువ : రూ.50,00,000-00
డిహెచఆర్ విలువ : రూ.20,00,000-00
మార్కెట్ విలువ : రూ.38,72,000-00
వేలం వాయిదాతేది: 6-7-2023
విజయవాడ ఇట్లు
ది.15-5-2023
ముత్యాల వెంకటరామారావు,
డిహెచ్ఆర్ తరఫు అడ్వకేటు.

IN THE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
I.P. NO. 81/2022

Between :
Bypaneni Kasaiah ..... Petitioner
V/s
1. Puli Pulla Reddy
2. Mudraboyina Bhargavi ... Respondents

పై నెంబరు గల పిటీషన్‌ను రెస్పాండెంట్ 1 మరియు 2 వారలపై పై తెలుపబడిన శ్రీ కోర్టువారి నందు ఐ.పి. దాఖలు చేసియున్నారు. సదరు కేసులో రెస్పాండెంటు నెం.1 వారు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. సదరు రెస్పాండెంటు నెం.1 హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు 14-6-2023 వాయిదా వేసినారు. కావున రెస్పాండెంటు నెం.1 స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ శ్రీ కోర్టువారి ఎదుట 14-6-2023 ఉదయం 10-30 గం.లకు హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల రెస్పాండెంటు నెం.1 పరోక్షమున శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.
వాయిదాతేది: 14-6-2023
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో ప్రకటించబడినది)

Mr.R.V.Rama Krishna,
J.DilipKumar,
Advocates,
Governorpet, Vijayawada-2.
Cell : 94401 75910

వేలం ప్రకటన
గౌరవనీయులైన నూజివీడు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.8/2018 ఇన్ ఓ.యస్.నెం.274/2017
(3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు - విజయవాడ)

బిట్వీన్:-
గుదె ధనలక్ష్మి ... డి.హెచ్.ఆర్
మరియు
బోళ్ళ సుశీల ... జె.డి.ఆర్

పై నెంబరుగల ఇ.పిలో జె.డి.ఆర్ తాలూకు ఆస్థిని శ్రీ నూజివీడు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ది.23-06-2023 తేదీన ఉదయం 10.30 ని॥లకు సదరు కోర్టు వారి ఎదుట వేలం నిర్వహించబడును. కనుక పాటదారులు సదరు తేదీన వేలమునకు హాజరయిన పాడుకొనవచ్చును.
షెడ్యూలు: కృష్ణాజిల్లా, ప్రస్తుతం యన్.టి.ఆర్ జిల్లా, తిరువూరు సబ్ రిజిస్ట్రార్‌వారి యిలాకా, తిరువూరు మున్సిపాలిటీలో చేరిన తిరువూరు పట్టణంలోని ఆర్.యస్.నెం.121/1 దాఖలా 169.4 చదరపు గజముల నివేశన స్థలం మరియు సదరు స్థలంలోని ఆర్.సి.సి.బిల్డింగ్ డోరు నెం.1-103కి హద్దులు:-
తూర్పు : రోడ్డు ; దక్షిణం: షేక్ దస్తగిరి సాహెబ్ గారి స్థలం ; పడమర: షేక్ గౌసు గారి స్థలం ; ఉత్తరం: షేక్ ముస్తఫా గారి స్థలం.

డి.హెచ్.ఆర్ విలువ రూ. 5,00,000/-
అమీనా విలువ రూ. 7,00,000/-
వేలం తేది : 23-06-2023
(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

పులపాక వీరరాఘవులు
డి.హెచ్.ఆర్ తరపున న్యాయవాది, నూజివీడు
సెల్: 9490338075

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE COURT:AT VIJAYAWADA
O.S. NO. 72/2021

Between :
1. M/s. The New India Assurance Co. Ltd., Rep. by its Divisional Manager, Vijayawada.
2. M/s Get Eggs Traders, Police Station Road, Challapalli, Krishna District, Rep. by their GPA holder, 1st Plaintiff / Company
... Plaintiffs
And
M/s Joshitha Road Lines, Rep. by Smt. M.Pushpa Latha wife of M.Ajay Babu, Plot No.157, 158,4th Cross Road, Auto nagar, Vijayawada-10.
.... Defendant

Defendant to take summons in the above suit filed against you by the plaintiff for recovery of the suit claim amount of Rs. 9,33,090/-. The said suit stands posted to04-07-2023 for your appearance at 10.30 AM, for appearance before this Hon'ble Court on that day
// By order//

Vijayawada
Dt.11-05-2023
K.Kumar,
Advocate for Plaintiffs,
Beside Hotel Ilapuram Smart,
Ramarao Street, Gandhi Nagar,
Vijayawada-03.

CHANGE OF NAME

I, SITARAMAIAH MAMIDI (Old Name), S/o. Venkateswara Rao Mamidi, R/o. D.No. 6-10-34, Pilla Kanakaiah Street, Tailorpet, Vijayawada-520 001, NTR Dist., A.P. I, declare that I, have changed my name as **SEETHARAMAYYA MAMIDI** (New Name). Hereafter my name is known and called as **SEETHARAMAYYA MAMIDI**.

SUIT SUMMONS
IN THE COURT OF THE XI ADDL. DISTRICT JUDGE, GUDIVADA
OS 2/2020

Between :
1. Jogi Siva Kumar
2. Jogi Venkateswara Rao
... Plaintiffs
And
Kagitha Vijetha, W/o Rama Krishna, D.No. 16/356-1, Machavaram, Manchavaram Rural, Chilakalapudi, Machilipatnam, Krishna District, Machilipatnam JrCJ
... Defendent

యీ నెంబరు దావాలో ప్రతివాదికి దావా సమన్లు నిమిత్తం ది. 15-6-2023వ తేదీకి వాయిదా వున్నది. కనుక వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు ప్రతివాది స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ పై కోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయటమైనది.
వాయిదా: ది.15-6-2023

గౌరి రాంబాబు, బి.కాం.,బిఎల్.,
గుడివాడ **అడ్వకేట్ ఫర్ ప్లెయింటిఫ్స్**
18-5-2023 **గుడివాడ.**

ORDER 38 RULE 5 CPC NOTICE
IN THE COURT OF THE XI ADDL. DISTRICT JUDGE, GUDIVADA
IA 281/2020 IN OS 2/2020

Between :
1. Jogi Siva Kumar
2. Jogi Venkateswara Rao
... Petitioners / Plaintiffs
And
Kagitha Vijetha, W/o Rama Krishna, D.No. 16/356-1, Machavaram, Manchavaram Rural, Chilakalapudi, Machilipatnam, Krishna District, Machilipatnam JrCJ
... Respondent / Defendent

యీ నెంబరు దావాలో ఐ.ఎ. 281/2020లో రెస్పాండెంట్‌కు Order 38 Rule 5 CPC నోటీసు నిమిత్తం ది. 15-6-2023వ తేదీకి వాయిదా వున్నది. కనుక వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు రెస్పాండెంటు స్వయంగా గానీ, ప్లీడరు ద్వారా గానీ పై కోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయటమైనది.
వాయిదా: ది.15-6-2023

గౌరి రాంబాబు, బి.కాం.,బిఎల్.,
గుడివాడ **అడ్వకేట్ ఫర్ పిటీషనర్స్**
18-5-2023 **గుడివాడ.**

మహారాజశ్రీ అవనిగడ్డ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో
ఓ.యస్.నెం. 96/2021

బిట్వీన్ :
పరిమి హనుమంతరావు ...వాది
మరియు
పాలడుగు అగ్రవాణి అండ్ ఒకరు ... ప్రతివాదులు
2వ ప్రతివాది : తలశిల చంద్ర పరమేశ్వరరావు, తండ్రి శివరామయ్య, నివాసం : ప్లాట్ నెం. ఎఫ్ఎఫ్-2, బ్లాక్ నెం.1, మహేశ్వరి టవర్స్, పవర్‌గ్రిడ్ ఎదురు, నున్న, విజయవాడ రూరల్.

పై నెంబరు దావాలో మీరు 2వ ప్రతివాది అయి వున్నారు. మీకు పై కోర్టు నుండి అనేక పర్యాయములు సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా సమన్లు అమలు చేయవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 28-6-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, లేదా మీ న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేయవలసి వున్నది. లేనిచో మీ పరోక్షమున దావా తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయటం జరిగినది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 28-6-2023

ఇట్లు
బొప్పన సుబ్రహ్మణ్యేశ్వరరావు,
సిహెచ్.రామస్వామి,
అడ్వకేట్స్,
అవనిగడ్డ- 521121
సెల్: 9949332270

పాస్‌పోర్టు పోయినది

సూరిపెద్ది ప్రసాద్, S/o. మాణిక్యశర్మ మరియు సూరిపెద్ది లలిత, W/o. ప్రసాద్, డోర్ నెం. 76/8/2-5/2/ఎ, మానవ మందిరం రోడ్డు, భవానీపురం, విజయవాడ, ఎన్.టి.ఆర్.జిల్లా వాస్తవ్యులు అయిన మాకు Bearing No: M5280252 మరియు M4096480 అను నెంబర్లు గల పాస్‌పోర్టు కలిగియున్నాము. తదుపరి ది. 05-03-2023వ తేదీన ఇల్లు మారుతున్న సమయంలో మార్గమధ్యలో ఈ పాస్‌పోర్టు ఉన్న కవరు పడిపోయినది. కావున దొరికినవారు పై అడ్రస్‌కి తెలియజేయగలరు.

ఇట్లు: **సూరిపెద్ది ప్రసాద్ & లలిత**
సెల్: 9441583364

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 395 OF 2016

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 15-169, 1st Floor, NVR Complex, Near Bus Stand, Sathupally, Khammam District, Represented by its Branch Manager Cum Foreman,
........DISPUTANT
VERSUS
Saggurthi Latha, & 4 Others
To
Opponent No.3. Mannam Kondala Rao, S/o. Venkateswara Rao, Age: 41 years, Occ: Conductor, APSRTC, VD Puram Depot, Vijayawada, R/o. H.No. 7-151/A, Vellaturu Post, Konduru Mandal, Krishna District.
......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 34,820=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted to 06-06-2023 for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 355 OF 2016

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 15-169, 1st Floor, NVR Complex, Near Bus Stand, Sathupally, Khammam District, Represented by its Branch Manager Cum Foreman,
........DISPUTANT
VERSUS
Mr. Yaganti Ganesh, & 2 Others
To
Opponent No.1. Pitta Kanta Rao, S/o. Yacob, Age: 49 years, Occ: Self Employee, Auto Driver(Own Auto But RC not in his Name), R/o. H.No. 2-79, Chityala, Sriniketan, Krishna District.
Opponent No.2. Shaik Hussain, S/o. Pentu Saheb, Age: 45 years, Occ: M.P.P. Penuballi Office Sub Ordinate, R/o. H.No. 4-155, Kalluru Mandal, Khammam District.
Opponent No.3. Sarikonda Kanusanyal, S/o. Srinivasa Raju, Age: 43 years, Occ: M.P.P. Office Sub Ordinate, Penubally,R/o.H.No.1-165/1,Main Road, Kalluru Mandal,Khammam District.
......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 45,033=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted to 06-06-2023 for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

IN THE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE, KRISHNA, MACHILIPATNAM.
I.A. 379/2022 in OS. 88/2015

Between :
Siddhabathula Venkata Adi Lakshmi (died) & Puvvula Kalpana Rai & Others
... Petitioners / Plaintiffs
And
Maddila Vinodhabala (Died) & others
.... Respondents / Respondents
R3 : Mokarla Rukmini W/o. Venkateswara Rao, D.No. 8-19-1/17, Arundati Nagar, 1st Line, Beside Street of Maruthi Show Room, Guntur.
R9 : Maddila Bhargavi D/o. Satya narayana, D.No. 24/143, Ramanaidu pet, Machilpatnam, Krishna District.

పై నెంబరు I.A. 379/2022 in OS 88/2015లో రెస్పాండెంట్స్ 3 & 9 గార్లకు నోటీసు అమలు నిమిత్తం ది. 15-06-2023న వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరయి పై నెంబరున ఎట్టి ఆక్షేపణలు వున్నా తెలుపుకొనగలరు. లేనియెడల తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందు మూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 15-06-2023

ఇట్లు.
పేర్ని సురేష్‌బాబు,
అడ్వకేట్,
మచిలీపట్నం **మచిలీపట్నం.**
తేది:22-05-2023 **ఫోన్ : 9346422969**

IN THE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE, KRISHNA, MACHILIPATNAM.
I.A. 380/2022 in OS. 88/2015

Between :
Siddhabathula Venkata Adi Lakshmi (died) & Puvvula Kalpana Rai & Others
... Petitioners / Plaintiffs
And
Maddila Vinodhabala (Died) & others
.... Respondents / Respondents
R3 : Mokarla Rukmini W/o. Venkateswara Rao, D.No. 8-19-1/17, Arundati Nagar, 1st Line, Beside Street of Maruthi Show Room, Guntur.
R9 : Maddila Bhargavi, D/o. Satya narayana, D.No. 4/143, Ramanaidu pet, Machilpatnam, Krishna District.

పై నెంబరు I.A. 380/2022 in OS 88/2015లో రెస్పాండెంట్స్ 3 & 9 గార్లకు నోటీసు అమలు నిమిత్తం ది. 15-06-2023న వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరయి పై నెంబరున ఎట్టి ఆక్షేపణలు వున్నా తెలుపుకొనగలరు. లేనియెడల తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందు మూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 15-06-2023

ఇట్లు.
పేర్ని సురేష్‌బాబు,
అడ్వకేట్,
మచిలీపట్నం **మచిలీపట్నం.**
తేది:22-05-2023 **ఫోన్ : 9346422969**

IN THE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE, KRISHNA, MACHILIPATNAM.
I.A. 381/2022 in OS. 88/2015

Between :
Siddhabathula Venkata Adi Lakshmi (died) & Puvvula Kalpana Rai & Others
... Petitioners / Plaintiffs
And
Maddila Vinodhabala (Died) & others
.... Respondents / Respondents
R3 : Mokarla Rukmini W/o. Venkateswara Rao, D.No. 8-19-1/17, Arundati Nagar, 1st Line, Beside Street of Maruthi Show Room, Guntur.
R9 : Maddila Bhargavi, D/o. Satya narayana, D.No. 4/143, Ramanaidu pet, Machilpatnam, Krishna District.

పై నెంబరు I.A. 381/2022 in OS 88/2015లో రెస్పాండెంట్స్ 3 & 9 గార్లకు నోటీసు అమలు నిమిత్తం ది. 15-06-2023న వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరయి పై నెంబరున ఎట్టి ఆక్షేపణలు వున్నా తెలుపుకొనగలరు. లేనియెడల తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందు మూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 15-06-2023

ఇట్లు.
పేర్ని సురేష్‌బాబు,
అడ్వకేట్,
మచిలీపట్నం **మచిలీపట్నం.**
తేది:22-05-2023 **ఫోన్ : 9346422969**

విద్యుత్‌ఛార్జీలు తగ్గించాలని టిడిపి నిరసనలు

ప్రజాశక్తి-యంత్రాంగం

పెంచిన విద్యుత్‌ఛార్జీలను తగ్గించాలని డిమాండ్‌చేస్తూ టిడిపి ఆధ్వర్యంలో పలుచోట్ల నిరసన కార్యక్రమాలు జరిగాయి. అవనిగడ్డ : ప్రభుత్వం మరోసారి విద్యుత్ ఛార్జీలు పెంచినందుకు, అప్రకటిత విద్యుత్ కోతలు నిర్వహిస్తున్నందుకు నిరసనగా అవనిగడ్డలోని 132 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు ఏడు దపాలుగా విద్యుత్ ఛార్జీలు పెంచి వినియోగదారులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఒకపక్క 24 గంటలు

అవనిగడ్డలో

ఉయ్యూరులో

పెదపారుపూడిలో

కరెంటు ఇస్తామని గొప్పలు చెప్పి అప్రకటిత విద్యుత్ కోతలు కొనసాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను తక్షణమే ఉపసంహరించు కోవాలనీ, విద్యుత్ కోతలు ఎత్తివేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి కర్ర సుధాకర్, నాయకులు బండే రాఘవ, మాచవరపు ఆదినారాయణ, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, షేక్ బాబావలి, మేఘవత్ గోపి, గుంటూరు వినయ్, దాసినేని శ్రీనివాసరావు, పులిగడ్డ నాంచారయ్య, పుల్లగోరు రాజేంద్రరావు, చెన్ను గాంధీ, మొగల్ మురాద్, తండు గంగాధర్, రేపల్లె అంకినీడు తదితరులు పాల్గొన్నారు. **పెదపారుపూడి :** పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాల కోరుతూ మండలంలోని వెంట్రప్రగడ విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట మండల టిడిపి అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు కొద్దిసేపు నిరసన తెలిపారు. టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ వర్ల కుమార్ రాజా మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాల్లో పేద ప్రజలపైన వైసిపి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచి మోయలేని భారం మోపుతూ వినియోగదారుల నడ్డి విరుస్తోందన్నారు. టిడిపి లీగల్ విభాగం మండల అధ్యక్షులు గొరిపర్తి రవికుమార్, మండల తెలుగు యువత అధ్యక్షులు కూచిపూడి నాగా ఆదిత్య, గ్రామ పార్టీ అధ్యక్షులు కూచిపూడి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. **ఉయ్యూరు:** పెరిగిన విద్యుత్ చార్జీలు తగ్గించి, వ్య వసాయ కనెక్షన్లకు మీటర్ల బిగింపు విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ఉయ్యూ రు అర్బన్, మండల పార్టీ అధ్వర్యంలో మంగళవారం స్థానిక విద్యుత్ సబ్టేషన్ ఎదుట ధర్నాచేశారు. వేసవిలో మండే ఎండలు, ఉక్కపోతతో ప్రజలు అవస్తలు పడుతుంటే రాత్రి పగలు తేడాలేకుండా అప్రకటిత విద్యుత్ కోత విధిస్తూ ఇబ్బంది పెడుతున్నారని పార్టీ మండల అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు జంపాన గుర్నాధరావు ఆందోళన వ్యక్తంచేశారు. నిరంతర విద్యుత్ సరఫరాచేసి, విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఉయ్యూరు మాజీ చైర్మన్ ఖుద్దూస్, జబర్లపూడి, సాయిపురం సర్పంచ్లు ప్రసాద్ , జానాషా, పార్టీ నాయకులు కొండాప్రవీణ్, జయదేవ్, రఫీ, పాలడుగు బాలాజీ, వెం కటనారాయణ, నజీర్, అప్పలనాయుడు, కుటుంబరావు, చిరంజీవి, బాబి, నరేశ్, వెంక టేశ్వరరావు, శివ, పైడయ్య తదితరులు పాల్గొన్నారు.

అగ్రికల్చరల్ అసిస్టెంట్‌పై ఫిర్యాదు

ప్రజాశక్తి-అవనిగడ్డ

మండల పరిధిలోని మోదుమూడి గ్రామానికి చెందిన రైతులు ఆ గ్రామంలోని రైతు భరోసా కేంద్రం విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ రామ తులసమ్మపై అవనిగడ్డ సబ్ డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి జయప్రదకు ఫిర్యాదు చేశారు మంగళవారం ఆ గ్రామానికి చెందిన రైతులు ఏ డి ఏ కార్యాలయానికి వచ్చి వినతి పత్రం అందజేశారు అగ్రికల్చర్ అసిస్టెంట్ తమను తాగుబోతులుగా దూషిస్తుందని మాండూస్ తుఫాను సమయంలో తుఫాను సమయంలో 2000 ఎకరాలకు సంబంధించిన 80 శాతం పొలం వర్షాలకు మునిగిపోయి నేలకు ఒరిగిపోయిందని తద్వారా తీవ్ర నష్టం జరిగిందన్నారు. అందుకు మోడీ గ్రామంలో ఆర్ బి కేలో పనిచేస్తున్న అగ్రికల్చర్ అసిస్టెంట్ గ్రామ తులసమ్మ అందరి పొలాలను సందర్శించి నష్టపరిహారం రాశారని కానీ మోదుమూడి గ్రామంలో కొందరికి మాత్రమే నష్టపరిహారం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ రైతులు కౌలు రైతులు పాల్గొన్నారు

మంత్రి బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

ప్రజాశకి-పెడన

రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ తనని ఓట్లు వేసి గెలిపించిన పెడన ప్రజల పట్ల బాధ్యతగా పనిచేయాలని జనసేన నాయకులు యడ్లపల్లి రామ్ సుధీర్ కోరారు. మంగళవారంనాడు పెడనలోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెడన నియోజవర్గ ప్రజలు దాహార్తితో అలమటిస్తున్నారన్నారు. పేకాట క్లబ్బుల నడపటంపై చూపిన శ్రద్ధ ఓట్లేసి గెలిపించిన ప్రజల గొంతు తడపడంలో చూపించాలని కోరారు. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కనపడగానే మంత్రులమన్న సంగతి మరచి మైకులు కనపడగానే నోటికి ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడుతుండటం సబబు కాదన్నారు. ఇళ్ల నిర్మాణాలపై శ్వేపత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పోలగాని లక్ష్మీనారాయణ, పుల్లేటి దుర్గారావు, పేరిశెట్టి విఙ్ఞేశ్వరరావు, గోట్రు నాని, క్రోవి సుందర రాజు, వరుదు రాము, దివి శ్రీనివాస్, కొఠారి ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్ల సేవలకు గుర్తింపు : ఎంపిడిఒ

ప్రజాశక్తి-ఉంగుటూరు

వాలంటీర్ల సేవా కార్యక్రమాలకు అవార్డులతో గుర్తింపు లభించిందని ఎంపీడీవో శేషగిరిరావు అన్నారు. మంగళవారం ఉంగుటూరు గ్రామంలో ఉత్తమ వాలంటీర్లకు సేవా రత్న అవార్డులను పంపిణీ చేశారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ పథకాలు వారికి చేరువ చేయడంలో ప్రతిభ చూపిన వారికి అవార్డులు అందాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎం.హరిబాబు

కౌలురైతులందరికీ గుర్తింపు కార్డులివ్వాలి: హరిబాబు

ప్రజాశక్తి-ఉయ్యూరు

భూయజమాని సంతకం నిబంధన సడలించి గ్రామసభల ద్వారా కౌలురైతులందరికీ గుర్తింపు కార్డులిచ్చి బ్యాంకు రుణం, రైతు భరోసా, పంటల భీమా, పంటనష్ట పరిహార , పంట అమ్ముకునే అవకాశం ఇవ్వాలని ఎపి కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. స్థానిక నాగళ్ల రాజేశ్వరమ్మ, జానకి రామయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వ్యవసాయ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో కౌలురైతుల బాధలను ప్రభుత్వం పట్టించుకోవాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం పాత కౌలు చట్టాలు రద్దుచేసి భూయజ మాని సంతకం ఉంటేనే కార్డులివ్వాలనే నిబంధన పెట్టిందన్నారు. దీంతో భూయజమానులు సంతకం చేయకపోవడంతో గుర్తింపు కార్డులు రావడం లేదని ఆందోళన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో దాదాపు 38లక్షల మంది కౌలురైతులుంటే కేవలం ఐదున్నర లక్షల మందికే కార్డులిచ్చారని, అందులో లక్షలోపు మందికి మాత్రమే రైతుభరోసా వస్తుందన్నారు. భూయజమాని సంతకం సడలించి అందరికీ గుర్తింపు కార్డులిచ్చి అన్ని పథకాలు వర్తింపజేయాలన్నారు. ఆకాల వర్షాలతో ఖరీఫ్, రబీ సీజన్లలో పంటలు తడిచాయన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్ధతు ధర ఏపంటకు రాలేదన్నారు. తడిసి, రంగుమారిన ధాన్యం కన్పిస్తే మిల్లర్లు, దళారులకు పండుగగా మారిందన్నారు. సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోసూరి శివ నాగేంద్రం, పంచకర్ల రంగారావు, సహాయ కార్యదర్శి ఎస్.నారాయణ, ఎం.సురేష్, ఉపాధ్యక్షురాలు ఎ.శైలజ, నాయకులు బుల్లయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బంక్ యజమానిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-చల్లపల్లి

రూ.2000 నోటు తీసుకోమంటూ వినియోగదారులను ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యాపార సంస్థలపై చర్యలు తీసుకోవాలని తీసుకోవాలని వినియోగదారుల హక్కుల సంఘం (సీఆర్వో ఇండియా) రాష్ట్ర ఉపాధ్యక్షులు తొమంద్రు శ్రీకాంత్ అధికారులను కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చల్లపల్లిలోని భారత్ పెట్రోల్ బంకులో రూ.2000 నోటు తీసుకోబోమంటూ బోర్డును తగిలించి వినియోగదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు.

దాతల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-ఘంటసాల

గ్రామాభివృద్ధి కోసం కంచర్ల అనిల్, సునీల్ సోదరులు అందిస్తున్న సేవలు అభినందనీయమని జడ్పీటీసీ తుమ్మల మురళీకష్ణ, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు పేర్కొన్నారు. ఘంటసాల మండల పరిధి కొడాలి గ్రామానికి చెందిన కంచర్ల వెంకట రత్నం - శివ సామ్రాజ్యంల

ఒప్పంద పత్రాలను అందజేస్తున్న దాతలు

జ్ఞాపకార్థం వారి కుమారులు సునీల్, అనిల్ లు రూ.6 లక్షల విలువ గల మహాప్రస్థాన వాహనాన్ని మంగళవారం గ్రామానికి బహూకరించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తమవంతు సహకారం అందించాలనే ఉద్దేశ్యంతో ఈ వాహనాన్ని అందజేశామన్నారు. భవిష్యత్లో కూడా గ్రామాభివద్ధికి తనవంతు సహకారం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా దాతలు సునీల్, అనిల్ ను తుమ్మల మురళీకష్ణ, చౌదరిబాబు, గ్రామప్రముఖులు, అభినందించి దుశ్శాలువాతో సత్కరించారు. కొడాలి, పరిసర గ్రామాలకు చెందిన వారు ఈ వాహనాన్ని ఉచితంగా వినియోగించుకోవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా వాహన నిర్వహణ బాధ్యతలను గ్రామస్థులు గుమ్మడి బాలసుబ్రహ్మణ్యం కి అప్పగించారు.

ప్రభుత్వ ఉద్యోగుల నిరాహార దీక్ష

మొవ్వ : అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం కృష్ణాజిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, మొవ్వ, ఘంటసాల యూనిట్ పాలకమండలి సభ్యులు మంగళవారం మొవ్వ తహశీల్దార్ కార్యాలయం వద్ద ఒకరోజు నిరాహార దీక్ష నిర్వహించారు.

ఉద్యోగుల సంఘం అధిష్టాన వర్గం పిలుపుమేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏపీజీఇఎ కృష్ణాజిల్లా అధ్యక్షుడు పి.రాము, మొవ్వ యూనిట్ (మొవ్వ,ఘంటసాల) అధ్యక్షులు కంచర్ల శివప్రసాద్, కృష్ణాజిల్లా యూనిట్ ఉపాధ్యక్షులు జి.శ్రీనివాసరావు, జిల్లా యూనియన్ ఉపాధ్యక్షులు బి.సురేష్‌బాబు నాయక్, కృష్ణాజిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీఎండి సలీం, మొవ్వ యూనిట్ అసోసియేట్స్ ప్రెసిడెంట్ కేపీ నెహ్రూ, మొవ్వ యూనిట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌతమ్ సురేష్ కృష్ణ, మొవ్వ యూనిట్ ఉపాధ్యక్షులు కె.మురళీకృష్ణ, చిందా శ్రీనివాసరాజు, జెవి ఈ సందర్భంగా తమ డిమాండ్ల నినాదాలు చేశారు..

జనసేన ఆర్థిక సహాయం

పెడన : మండల పరిధిలోని ఉరివి గ్రామానికి చెందిన రైతు కూనసాని దుర్గారావు పశువుల మేత కోసం ఏర్పాటుచేసిన 15 ఎకరాల గడ్డివాము ఈనెల 18న అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. స్థానిక కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న పెడన నియోజకవర్గ జనసేన నాయకులు యడ్లపల్లి రామ్ సుధీర్ మంగళవారం ప్రమాద స్థలాన్ని పరిశీలించి బాధితునికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

బంటుమిల్లి : బంటుమిల్లి మండలంలోని ముంజులూరు గ్రామానికి చెందిన మెట్ల వీరయ్య ఇటీవల ప్రమాదవశాత్తు కారు ప్రమాదంలో బలమైన గాయాలు తగలడంతో ఆయనని పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా బాధితులకు అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బోయిన ఉదయ భాస్కరరావు, పంచకర్ల వీరస్వామి దొండపాటి సత్యనారాయణ, పంచకర్ల వెంకటరమణ దొండపాటి శ్రీనివాస్ చిన్నం నాని వి. సురేష్, పుల్లేటి దుర్గారావు పోలగాని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

డస్ట్‌బిన్లు, శుభ్రత కిట్లను పంపిణీ చేస్తున్న శ్రీధర్‌రెడ్డి

రెడ్‌క్రాస్ సొసైటీ సేవలు అపూర్వం

ప్రజాశక్తి-వన్‌టౌన్: రెడ్‌క్రాస్ సొసైటీ ప్రకతి విపత్తులకే కాకుండా సామాజికి వికాసానికి సైతం అపూర్వమైన సేవలందిస్తుందని ఆ సంస్థ ఆంధ్రప్రదేశ్ ఛైర్మన్ డాక్టర్ ఏ శ్రీధర్‌రెడ్డి అన్నారు. రెడ్‌క్రాస్ సోసైటీ ఆర్‌ఈసీ లిమిటెడ్, కేబీఎన్ కళాశాల యూత్ రెడ్‌క్రాస్ వాలంటీర్లు, ఎన్‌ఎస్‌ఎస్ విభాగాల సహకారంతో 'ఆరోగ్యం - పరిశుభ్రత - పర్యావరణ' పేరుతో వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతతో పాటుగా పర్యావరణ సమస్యలపై అవగాహన కల్పించేందుకు చేపట్టిన రాష్ట్రవ్యాపిత ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం విజయవాడలో ప్రారంభించారు. అందులో భాగంగా పట్టణంలోని వివిధ మురికివాడల్లో మహిళలకు, పిల్లలకు, కౌమరదశలో ఉన్న బాలికలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించటంతో పాటుగా వారి వాలంటీర్ల ద్వారా కమ్యూనిటీ నిఘా చేపట్టనున్నారు. ఈ సందర్భంగా నగరంలోని ఎర్రకట్ట దిగువన ఉన్న ప్రాంతంలో ఈ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ ఏ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలోని వివిధ వెనుకబాటు కలిగిన ప్రాంతాల్లో ప్రజలకు ఆరోగ్యం, పర్యావరణ పరిస్థితులు తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు ఈ క్యాంపెయిన్ చేపట్టనున్నట్లు చెప్పారు. ఆగస్టు 15వ తేదీన సుమారు ఐదు వేల మంది వాలంటీర్లతో సుమారు లక్ష ఇళ్లను కవర్ చేసే విధంగా ఈ క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఈ ప్రచార కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాపితంగా నిర్వహించనున్నట్లు వివరించారు. అంతేకాకుండా ప్రచారంలో భాగంగా డస్ట్‌బిన్ వ్యక్తిగత శుభ్రతకు సంబంధించిన కిట్లను అందించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి, రెడ్‌క్రాస్ సోసైటీ ఏపీ సీఈవో ఏకే పరిడా, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ విజయవాడ రీజియన్ అధికారిణి జయంతి, రెడ్‌క్రాస్ సోసైటీ ఏపీ బ్లడ్ బ్యాంక్ స్టేట్ కో-ఆర్డినేటర్ బీవీఎస్ కుమార్, కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాల్లేని నగరంగా తీర్చిదిద్దాలి : సిపి

ప్రజాశక్తి-విజయవాడ: ఆర్‌ఆర్‌ఆర్ (రెడ్యూస్, రీ యూజ్, రీసైకిల్) పోస్టర్‌ను పోలీసు కమిషనర్ వారి కార్యాలయంలో డిసిపి విశాల్‌గున్నితో కలిసి సి.పి కాంతిరాణాటాటా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సి.పి మాట్లాడుతూ మేరా లైఫ్ స్వచ్ఛ షెహర్ కార్యక్రమంలో భాగంగా విజయవాడ వ్యర్థాలు లేని నగరంగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని విజయవాడ నగర ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ వారు ఆర్‌ఆర్‌ఆర్ (రెడ్యూస్, రీయూస్, రీసైకిల్) సెంటర్లను ఈ నెల 20 నుంచి వచ్చే నెల ఐదవ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్లలో పౌరులు, సంస్థలు, వాణిజ్య సంస్థలు తదితర సంస్థలు ఉపయోగించిన, నిరుపయోగంగా ఉన్న బట్టలు, పాదరక్షలు, పుస్తకాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, ఎలక్ట్రానిక్-వ్యర్థాలను అందచేయాలని కోరారు. విజయవాడలోని పౌరులు, సఫాయిమిత్రలు, ఎస్‌హెచ్‌జి సభ్యులు, స్థానిక ప్రభావశీలులు అందరూ "మేరీ లైఫ్ -మేరీ స్వచ్ఛ్ షెహర్ క్యాంపెయిన్"లో విరివిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కళాకారుల సంక్షేమానికి కృషి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ

ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాలకు వివిధ కళారుపాలతో జీవం పోసి భావితరాలకు అందిస్తున్న పేద కళాకారులను ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సహిస్తుందని, కళాకారుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన కళాకారులకు మంజూరైన గుర్తింపు కార్డులను మంగళవారం కలెక్టర్ ఆయన కార్యాలయంలో అందజేశారు. అనంతరం మాట్లాడుతూ 58 సంవత్సరాలు నిండిన అర్హులైన కళాకారులకు పెన్షన్ మంజూరు చేసేలా సాంస్కృతిక శాఖకు ప్రతిపాదనలు పంపిస్తున్నామన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 200 మంది వృద్ధ కళాకారులకు పెన్షన్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. 3,463 మంది డప్పు కళాకారులకు పెన్షన్లను మంజూరు చేసి నెలకు రూ.3 వేల చొప్పున అందిస్తున్నామన్నారు. డప్పు కళాకారులకు నృత్యాల గేయాలపై శిక్షణ అందించి వారి ప్రతిభను మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసే సాంస్కృతిక కార్యక్రమాలలో జిల్లాకు చెందిన డప్పు కళాకారుల సేవలను వినియోగించుకునేలా అధికారులను ఆదేశిస్తామన్నారు. గుర్తింపు కార్డుల ద్వారా కళాకారులు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసంబంధాల అధికారి ఎస్‌వి మోహన్‌రావు, ఆడియో విజువల్ సూపర్‌వైజర్ ఎ.సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేస్తున్న కలెక్టర్ డిల్లీరావు

పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, సవరణలకు సంబంధించి సమర్పించిన పెండింగ్ దరఖాస్తులను రెండు రోజుల్లో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా రూపొందించడంపై మంగళవారం కలెక్టర్ డిల్లీరావు అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫారం-6, 6ఏ, 7, 8లకు సంబంధించి జిల్లాలో ఇప్పటివరకు 12,916 దరఖాస్తులు సమర్పించడం జరిగిందన్నారు. వీటిలో ఇంకనూ 8,030 దరఖాస్తులను పరిష్కరించాల్సి ఉందన్నారు. అధికారులు సమన్వయం చేసుకుని పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపొందించడానికి సహకరించాలని కలెక్టర్ డిల్లీరావు కోరారు.

సివిల్స్ ఫలితాల్లో సత్తా చాటిన 'తక్షశిల'

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

యూపీఎస్సీ-2022 ఫలితాల్లో తక్షశిల ఐఏఎస్ అకాడమీ విద్యార్థులు సత్తా చాటారనీ సంస్థ ఎం.డి.దుర్గ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. తక్షశిల ఐఏఎస్ అకాడమీలో శిక్షణ తీసుకున్న వారిలో ఉమా హారతి. ఎన్ ఆలిండియా స్థాయిలో మూడో స్థానం సాధించినట్లు తెలిపారు. శాఖమూరి శ్రీ సాయి అర్షిత్ 40 వ ర్యాంకు, ఆవుల సాయి కృష్ణ 94 ర్యాంకు, నిధిపై 110 ర్యాంకు, కసిరాజు పావన సాయి సాహిత్య 234 ర్యాంకు, రిత్విక్ సాయి కొట్టే 558 వ ర్యాంకు, దీప్తి చౌహాన్ 630వ ర్యాంకు, అక్షయ్ దీపక్ 759 వ ర్యాంకు సాధించారని అన్నారు. . తమ అకాడమీ నుంచి శిక్షణ తీసుకుని మెరుగైన ర్యాంకులు సొంతం చేసుకోవడం పై హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత మందిని ఐఏఎస్ ఐపీఎస్ లు తీర్చిదిద్దేందుకు మెరుగైన శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ ఎంఎ, బీఏ పేరుతో డిగ్రీ,పీజీ చదివే విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు సివిల్స్ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

రెయిన్‌బోలో హెమటో అంకాలజీ విభాగం ప్రారంభం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: డాక్టర్ అక్కినేని వీణ సారథ్యంలో రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పటల్‌లో పీడియాట్రిక్ హెమటె అంకాలజీ విభాగం ప్రారంభించినట్లు ఆసుపత్రి యూనిట్ హెడ్ గుణశేఖర్ చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో మొదటి పీడియాట్రిక్ హెమటో అంకాలజీ విభాగం తమదేనని తెలిపారు. డాక్టర్ అక్కినేని వీణ పీడియాట్రిక్స్‌లో డాక్టర్ ఆఫ్ మెడిసిన్ (డిఎం) పీడియాట్రిక్ అంకాలజీ, పీడియాట్రిక్ హెమటో అంకాలజీలో డాక్టరేట్ ఆఫ్ మెడిసిన్ చేశారని తెలిపారు. పీడియాట్రిక్స్‌లో అపార అనుభవం ఉన్న డాక్టర్ వీణ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక పరిశోధనా పత్రాలు సమర్పించారన్నారు. పీడియాట్రిక్ హెమటో అంకాలజీ విభాగంలో ఆమె సేవలు తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

గంజాయి కేసులో నలుగురికి జైలు

ప్రజాశక్తి-విజయవాడ: పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి కలిగి ఉన్న నలుగురు వ్యక్తులకు జైలు శిక్ష విధిస్తూ న్యాయ స్థానం తీర్పునిచ్చింది. గంజాయి కల్గి ఉన్నట్లు నిందితులపై నేరం ఋజుకావడంతో మంగళవారం విజయవాడ నాల్గవ అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ డి. శేషయ్య నిందితులకు జైలు శిక్ష విధించారు. గుడివాడ దానియేల్ పేటకు చెందిన దోద్దవరపు సుబ్రహ్మణ్యం, విజయవాడ రామవరప్పాడుకు చెందిన చల్లా మట్టయ్య , కావటి రామకృష్ణ, జక్కంపూడికి చెందిన మల్లిమూడి త్రినాద్‌లలో ఒకొక్కరికి ఒక సంవత్సర కాలం జైలు శిక్ష విధిస్తూ మెజిస్ట్రేట్ తీర్పునిచ్చారు. ఈ కేసులో ఆరుగురిని అరెస్ట్ చేసి, విచారణ అనంతరం కేసు నమోదు చేసి, కోర్టుకు హాజరుపరిచారు. ఆరుగురిలో ఇద్దరు మృతి చెందగా మిగిలిన నలుగురికి జైలు శిక్ష పడింది.

వ్యాపారులు నిబంధనలు అతిక్రమిస్తే జరిమానా

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ సర్కిల్-2 కార్యాలయంలో మంగళవారం మొబైల్ కోర్టు జరిగింది. లైసెన్స్ లేకుండానే వ్యాపారం నిర్వహిస్తున్న వారు, మునిసిపల్ నిబంధనలకు విరుద్ధంగా జనావాసాల్లోకి పందులు, పశువులను వదిలేస్తున్న వారిపై ప్రజారోగ్య విభాగం అధికారులు నమోదు చేసిన 23 కేసులకు సంబంధించిన వారిని న్యాయమూర్తి వి విజయ్‌కుమార్‌రెడ్డి ఎదుట హాజరుపరచగా, ఆయన వారికి 11,040 జరిమానా విధించారు. విచ్చల విడిగి రోడ్లపైకి పశువులను వదిలేస్తున్న వారు, లైసెన్స్ లేకుండా అక్రమంగా వ్యపారం నిర్వహిస్తూ, విఎంసి రాబడికి గండిపడేటట్లు వ్యవహరిస్తున్న పలువురు వ్యాపారులకు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. అనంతరం న్యాయమూర్తి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు.

హెచ్‌డిఎఫ్‌సి రుణమేళా

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

ప్రముఖ బ్యాంకులలో ఒకటైన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు రుణ మేళాను ప్రారంభించినట్లు బ్యాంకు హెడ్ రాహుల్ శ్యామ్ శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. ఏలూరుతో పాటు విజయవాడలో కూడా ప్రారంభించినట్లు తెలిపారు. ఇందులో చిన్న, సన్నకారు రైతులు, ఎఫ్‌పీఓలు, అగ్రి స్టార్టప్‌లు, చిన్న అగ్రి వ్యవస్థాపకులు, ట్రాన్స్‌పోర్టర్లు, దుకాణదారులు, ఆరోగ్య సంరక్షణ సంస్థలు, ఎం.ఎస్.ఎం.ఈ ప్రతినిధులు హాజరయ్యారని తెలిపరు. వినియోగదారులతో సహా 14 వేల మందికి వారికి కావాల్సిన విధంగా ఋణాలను అందించే విధంగా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు.

సివిల్స్ ఫలితాల్లో 'శరత్ చంద్ర' సత్తా

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: యుపిఎస్‌సి సివిల్స్ పరీక్షా ఫలితాలలో నగరంలోని శరత్ చంద్ర ఐఎఎస్ అకాడమి విద్యార్థులు జాతీయ స్థాయి ర్యాంకులతో అద్భుత విజయాలు సాధించారని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శరత్ చంద్ర తోట తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను మంగళవారం సాయంత్రం ఎం.జి.రోడ్డులోని సంస్థ కార్యాలయంలో సివిల్స్‌లో సత్తా చాటిన విద్యార్థుల అభినందన సభ జరిగింది. ఈసందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శరత్ చంద్ర మాట్లాడుతూ తమ అకాడమి విద్యార్థులు 50కిపైగా ర్యాంక్‌లు సాధించారని తెలిపారు. తమ విద్యార్థి పవన్ దత్త 22వ ర్యాంకు మొదటి ప్రయత్నంలోనే సాధించాడని అన్నారు. అలాగే హెచ్.ఎస్.భావన 55వ ర్యాంకు, ఆర్ణవ్ 56వ ర్యాంకు, శ్రీ ప్రణవ్ 60వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. నిధి 110వ ర్యాంకు, లక్ష్మీ సుజిత 311వ ర్యాంకు, శ్రవన్ కుమార్ 426వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. గ్రామీణ నేపథ్యం నుండి వచ్చిన విద్యార్థులకు అధికంగా ర్యాంకులు సాధించడం ఆనందంగా ఉందని తెలిపారు. ముఖ్యంగా ఇంజనీరింగ్, మెడిసిన్, ఆర్ట్స్ బ్యాక్ గ్రౌండ్ నుండి వచ్చిన విద్యార్థులకు జాతీయ స్థాయిలో మంచి ర్యాంకులు సాధించారని తెలిపారు. తెలుగుమీడియంలో చదివిన విద్యార్థులకు కూడా ర్యాంకులు వచ్చాయని తెలిపారు. గతంలో కూడా తమ విద్యార్థులు చక్కటి ఫలితాలు సాధించారని తెలిపారు. శరత్ చంద్ర ఐఎఎస్ అకాడమి ఇంటర్‌తో పాటు, డిగ్రీతో పాటు ఐఎఎస్‌లో ఫౌండేషన్‌తో చక్కటి శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.